# మణిపూర్ సంక్షోభం.. కేంద్రం కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ: సంక్షోభంలో ఉన్న మణిపూర్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని.. మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇవాళ జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో హోం శాఖ మంత్రి అమిత్ షా సంబంధిత ఆదేశాలను జారీ చేశారు. మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి. ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోండి అని అమిత్ షా మణిపూర్ అధికార యంత్రాంగానికి సూచించారు. మణిపూర్‌లో రాష్ట్రపతి విధింపు తర్వాత.. అక్కడి శాంతి భద్రతలపై జరిగిన తొలి సమీక్షా సమావేశం ఇదే కావడం గమనార్హం. ఈ సమావేశానికి మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ఇతర ఉన్నతాధికారులు, సైన్యం.. పారామిలిటరీ తరపున ప్రతినిధులు హాజరయ్యారు. 2023 మే నుంచి ఈ ఈశాన్య రాష్ట్రంలో తెగల వైరంలో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొనేలా ప్రయత్నాలను కేంద్రం ఇప్పుడు ముమ్మరం చేసింది. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో.. ఇటీవల ఫిబ్రవరి 13వ తేదీన సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కల్లోల పరిస్థితులను ఆసరాగా చేసుకుని భద్రతా బలగాలకు చెందిన ఆయుధాలను కొందరు ఎత్తుకెళ్లారు. ఈ నేపథ్యంలో.. అక్కడి ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ భల్లా కీలక విజ్ఞప్తి చేశారు. తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్ణీత సమయంలోగా ఆయుధాలను తిరిగి ఇస్తే ఎలాంటి చర్యల ఉండవని.. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం కలవనుంది. కాగా, తెలంగాణ సర్కార్ శనివారం.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలను ప్రారంభించనుంది. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు- మొదటి విడతలో 50 బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు, 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు, 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా సీఎం శంకు స్థాపన చేయనున్నారు. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇదిలా ఉండగా, ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని.. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# ముఖ్యమంత్రులతో సంబంధం లేకుండా అభివృద్ధి కోరుకునే వ్యక్తిని: కిషన్ రెడ్డి

**హైదరాబాద్, :** పార్టీలు, ముఖ్యమంత్రులతో సంబంధం లేకుండా తెలంగాణ అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని తాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రులకు ఎన్నో లేఖలు రాశానని చెప్పారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అబద్ధాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10 లక్షల కోట్ల విలువైన పనులను తాము ఇప్పటికే వివరించామని అన్నారు. తాను ఇతర కేంద్రమంత్రులను బెదిరించానంటూ కాంగ్రెస్ నేతలు దిగజారుడు మాటలు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నిర్మించే ఏడు టెక్స్‌టైల్ పార్కులలో ఒకటి తెలంగాణకు తీసుకువచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం ఆర్ఆర్ఆర్‌ను మంజూరు చేసిందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. హామీలను పక్కన పెట్టి బీజేపీపై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు.

# మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, :** తెలంగాణలోని మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని న్యాయస్థానం సవరణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. మరోవైపు తెలంగాణలో బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరించింది. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేసింది. సినిమా టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సమయంలో జస్టిస్ బి. విజయ్ సేన్‌రెడ్డి ధర్మాసనం ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సెకండ్ షోలకు పిల్లలు వెళ్లడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు... రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 ఏళ్ల లోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ విషయమై అన్ని వర్గాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో మల్టీప్లెక్స్ యాజమాన్యాలు హైకోర్టు ఉత్తర్వులపై మధ్యంతర పిటిషన్ దాఖలు చేశాయి. పిల్లల ప్రవేశంపై ఆంక్షల కారణంగా తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తమ పిటిషన్‌లో పేర్కొన్నాయి. దీనిపై రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకునేవరకు హైకోర్టు ఆంక్షలను ఎత్తివేయాలని కోరాయి. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం గత ఉత్తర్వులను సవరించి, 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని తెలిపింది.

# రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు: కేటీఆర్



**హైదరాబాద్, :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు దాటినా ఆరువేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో నీళ్లు పాతాళానికి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాలికి పోయాయాని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో నీళ్లు, నిధులు, నియామకాల గురించి మాట్లాడుకున్నామని, వాటి సాధన కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికి నీళ్లు తెచ్చుకున్నామని, సాగునీటిని ఇచ్చి వ్యవసాయ విస్తరణ పెంచడం ద్వారా పంట దిగుబడి పెంచామని, లక్షలాది ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలకు కేసీఆర్ సంపూర్ణ న్యాయం చేశారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ మీద కోపంతో సాగునీరు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని ధ్వజమెత్తారు.

# హైదరాబాద్‌కు మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయాలి



**హైదరాబాద్, :** హైదరాబాద్ నగరానికి మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గనుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు టీజీఎండీసీ నుండి ఇసుకను సరఫరా చేయాలని అన్నారు. నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీయే సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వమే సరైన ధరలకు ఇసుకను సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మైనర్ ఖనిజాల బ్లాకుల వేలానికి వెంటనే టెండర్లను పిలవాలని ఆయన సూచించారు.

# గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు

మొదటి పేజీ తరువాయి



పేదల జీవితాల్లో వెలుగు రావాలనేదే తన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు, ఆ ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు అని వ్యాఖ్యానించారు. అయితే, ప్రజలు వెంటనే తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి నెల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు నిత్యం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం నుంచి అందే ప్రతి సేవ కూడా సెల్ ఫోన్ సాయంతో అందించేందుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగుమందులతో వ్యవసాయంలో ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామని... అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ద్వారా పేదల జీవితాల్లో మార్పులు తీసుకువస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. సంపద ఎలా సృష్టించాలనే దానిపై నిత్యం ఆలోచిస్తున్నామని అన్నారు. “కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 మాసాల్లోనే 12.9 శాతం వృద్ధి రేటు నమోదు చేశాం. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కలిసి చేసే పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం” అని చంద్రబాబు వివరించారు. ఇక, నాగరిక ప్రపంచంలో పారిశుద్ధ్యం చాలా అవసరం అని అన్నారు. గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ పరిస్థితులు మెరుగుపరుస్తున్నామని... మరో రెండు నెలల్లో రహదారులపై గుంతలు పూడ్చడం పూర్తవుతుందని చెప్పారు.

గంగాధర నెల్లూరులో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

ఏపీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకే 87.96 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయింది. రూ.2,397 కోట్ల మేర లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ము పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారు. జియో ట్యాగ్ విధానం ద్వారా పెన్షన్ పంపిణీని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ, ఎస్సీ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. లబ్ధిదారుల కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఓ కల్లు గీత కార్మికుడి కుటుంబ పరిస్థితి చూసి చలించిపోయిన సీఎం చంద్రబాబు... అతడి ఇద్దరు మనవరాళ్లకు రూ.2 లక్షల చొప్పున ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ ఇద్దరు ఆడపిల్లలను వెల్ఫేర్ స్కూల్లో చేర్చాలని, ఆ కల్లు గీత కార్మికుడి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వాత్సల్య పథకం కింద ఒక్కొక్కరికి ప్రతి నెలా రూ.4 వేలు చొప్పున ఇద్దరు ఆడపిల్లలకు మొత్తం రూ.8 వేలు... 18 సంవత్సరాలు నిండే వరకు వారికి అందించేలా ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనలో భాగంగా, గంగాధర నెల్లూరులో స్థానికులను పలకరించిన చంద్రబాబు వారితో సెల్ఫీ దిగారు.

# చంద్రబాబు ఒంటరేనా.. కూడా ఎదురుతిరుగుతున్నాడా?

మొదటి పేజీ తరువాయి



అయితే, త్వరలో జరిగే లోక్ సభ స్థానాల డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం ప్రతిపాదనల్లో ఉన్న ప్రక్రియ యథా ప్రకారం అమలు అయితే ఏపీ కూడా లోక్ సభ స్థానాలను కోల్పోవాల్సివస్తోంది. జనభా నియంత్రణ పాటించిన దక్షిణాదిలో భారీగా సీట్లు తగ్గి ఆ మేరకు ఉత్తరాదికి పార్లమెంటు సీట్లు పెరుగుతాయంటున్నారు. దీనివల్ల దక్షిణాదికి రాజకీయంగా ప్రాధాన్యం తగ్గిపోతుందనే ఆందోళన పెరుగుతోంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు సంఘటితమవుతున్నాయి. ఐదు దక్షిణాది రాష్ట్రాలకు నాలుగు రాష్ట్రాల సీఎంలు చేతులు కలిపేలా అడుగులు వేస్తుండగా, ఈ కూటమికి దూరంగా ఒంటరిగా ఏపీ సీఎం చంద్రబాబు మిగిలిపోనున్నారని అంటున్నారు. భౌగోళికంగా ఏపీ దక్షిణాది రాష్ట్రాల్లో చాలా కీలకంగా ఉంది. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణతో సరిహద్దులు పంచుకుంటున్న ఏపీలో పాలక పార్టీ రాజకీయంగా మిగిలిన రాష్ట్రాలతో సత్సంబంధాలనే కొనసాగిస్తోంది. అయితే ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలతో ఆ బంధాలు ప్రభావితమవుతాయా? అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా లోక్ సభ స్థానాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల్లో గణనీయంగా సీట్లు తగ్గిపోతాయనే ఆవేదన రోజు రోజుకు పెరిగిపోతోంది. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు ముఖ్యమంత్రులు ఈ విషయమై ఇప్పటికే తమ ఆందోళనను వ్యక్తం చేశారు. దక్షిణాదికి ప్రాధాన్యం తగ్గించేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. అదే జరిగితే ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కోక తప్పదని హెచ్చరిస్తున్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అంతకుముందు కర్ణాటక సీఎం సిద్దరామయ్య ఈ విధంగానే ప్రకటనలు చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా పార్లమెంట్ స్థానాల డీలిమిటేషన్ పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల తమిళనాడులో పర్యటించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా దక్షిణాది రాష్ట్రాల ఆందోళన అనవసరమని సర్ది చెప్పేప్రయత్నం చేశారు. ఇదేసమయంలో అమిత్ షా వ్యాఖ్యలను కోట్ చేస్తూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలంటూ సిద్ధూ పిలుపునిచ్చారు. దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల్లో తమిళనాడులో డీఎంకే, కేరళలో సీపీఎం, కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ పాలిస్తున్నాయి. ఈ నాలుగు రాష్ట్రాలు ఇండి కూటమి పార్టీలే. ఇక మిగిలిన రాష్ట్రం ఏపీలో ప్రస్తుతం ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంది. ప్రస్తుత విధానంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఏపీలో కూడా ఐదు నుంచి ఆరు స్థానాలు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వంలో ఏపీలోని కూటమి కూడా భాగస్వామ్యం కావడంతో సీఎం చంద్రబాబ కానీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కానీ పెదవి విప్పలేకపోతున్నారు. దీంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ, ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒంటరి వారు అవుతారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీనియర్ నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్షిణాదిలో గుర్తింపు ఉంది. ఆయన సీఎంగా ఉంటూనే సమర్థంగా జనాభా నియంత్రణ విధానాలు పాటించారు. అవి సత్ఫలితాలు ఇచ్చాయని చెబుతుంటారు. అయితే అదే చంద్రబాబు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని జనాభా నియంత్రణకు ఫుల్ స్టాప్ పెట్టి.. కొత్తగా జననాలు పెరిగేలా ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నారు. తన జనాభా నియంత్రణ పాలసీని పునఃసమీక్షించుకున్న చంద్రబాబు.. డీలిమిటేషన్ లో దక్షిణాదికి జరగబోయే అన్యాయంపై మాట్లాడటం లేదని విమర్శలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చంద్రబాబు శిష్యుడిగా గుర్తింపు తెచ్చుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం కేంద్రంపై పోరు బాటకు సిద్ధమవడం విశేషంగా భావిస్తున్నారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో సీఎంగా పనిచేస్తున్నవారిలో అత్యంత సీనియర్ చంద్రబాబే.. ఆయనే మెతకగా ఉండటంపై ప్రజలు కూడా ఆసక్తిగా గమనిస్తున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర సీఎంగా, ప్రస్తుతం ఎన్డీఏలో కీలక నేతగా చంద్రబాబు వ్యవహరించడానికి కారణం ఆయన పార్టీకి వచ్చిన పార్లమెంట్ సీట్లేనంటూ చాలా మంది గుర్తు చేస్తున్నారు. ఇక సీట్లు తగ్గిపోతే భవిష్యత్ రాజకీయాల్లో కేంద్రంలో దక్షిణాది పాత్ర నామమాత్రమయ్యే పరిస్థితులు నెలకొనడంపై చంద్రబాబు మౌనంగా ఉండటం చర్చకు తావిస్తోంది. అదేసమయంలో డీలిమిటేషన్ ప్రక్రియకు జనాభా ప్రాతిపదిక కాకుండా ఇతర అంశాలను పరిగణలోకి తీసుకునేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చే సామర్థ్యమూ చంద్రబాబు ఒక్కరికే ఉందంటున్నారు. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి మిగతా దక్షిణాది రాష్ట్రాలు తనను అనుసరించేలా చేస్తారా? లేక మౌనంగా ఉండిపోయి ఒంటరిగా మిగిలిపోతారా? చూడాల్సివుందని అంటున్నారు.

# మూడు రోజుల జనసేన ప్లీనరీ కాస్తా ఒక్కరోజే

మొదటి పేజీ తరువాయి




అయితే తాజాగా దీనిపై యూటర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ తొలిసారి గెలిచిన పిఠాపురం నియోజకవర్గం లో జనసేన పార్టీ ప్లీనరీ కోసం ఏర్పాట్లు నెల రోజుల క్రితమే మొదలయ్యాయి. ఇప్పటికే ప్లీనరీ సక్సెస్ చేసేందుకు పార్టీ తరఫున 14 కమిటీలను కూడా నియమించారు. అలాగే మంత్రి నాదెండ్ల మనోహర్ రెగ్యులర్ గా పిఠాపురం వెళ్లి జనసేన నేతలతో భేటీ అవుతూ ప్లీనరీపై సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్లీనరీ మూడు రోజుల నుంచి ఒక్క రోజుకు తగ్గించిన విషయం బయటపడింది. గతంలో మూడు రోజుల పాటు అట్టహాసంగా ప్లీనరీ నిర్వహించాలని భావించిన జనసేన పార్టీ ఇలా హఠాత్తుగా ఎందుకు వెనక్కి తగ్గిందనే దానిపై జనసైనికులతో పాటు పొలిటికల్ సర్కిల్స్ లో కూడా చర్చ జరుగుతోంద. అయితే పార్టీ మాత్రం ఇప్పటివరకూ దీనిపై ప్రత్యేకంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్ కానీ, కందుల దుర్గేష్ కానీ, ఇతర నేతలు కానీ తమ ప్రకటనల్లో మాత్రం మార్చి 14న జరిగే ప్లీనరీ అనే చెప్పడం మొదలుపెట్టారు. దీంతో మూడు రోజుల ప్లీనరీ ఒక్క రోజుకు పరిమితమవుతోందని అర్థమవుతోంది. అయితే దీని వెనుక పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఇందులో అసెంబ్లీ సమావేశాలు, పవన్ ఆరోగ్యం, వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలు ఉన్నట్లు సమాచారం.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 19 వరకూ ఉన్నాయి. మధ్యలో మూడు రోజుల పాటు ప్లీనరీ నిర్వహించి రాజకీయ ప్రసంగాలు చేయడం సరకాదనే భావన వ్యక్తమైనట్లు తెలుస్తోంది. అలాగే అధినేత పవన్ కళ్యాణ్ వెన్నునొప్పితో బాధపడుతున్నారు. దీంతో ఆయన మూడు రోజుల పాటు ఇందులో పాల్గొనే అవకాశాలు లేవు. అలాగే వివిధ వర్గాల నుంచి మూడు రోజుల ప్లీనరీకి బదులు ఒక రోజు సరిపోతుందనే సలహా వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో జనసేన రూటు మార్చినట్లు సమాచారం.

# మున్సిపాలిటీలకు మంత్రి నారాయణ గుడ్ న్యూస్




అమరావతి,: ఆంధ్రప్రదేశ్ లోని మున్సిపాలిటీలకు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త చెప్పారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు, సీఆర్డీఏ కు అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వానికి పాలన చేతకాకపోవడంతో కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం మళ్లించారని, దీంతో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇక మున్సిపల్ శాఖ విషయానికి వస్తే ప్రజలు మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు ప్రజలు చెల్లించే పన్నులు చట్టం ప్రకారం స్వపరిపాలనలో భాగంగా ఆ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయవచ్చని అన్నారు. డ్రెయిన్లు శుభ్రం చేసుకోవడం, తాగు నీటి అవసరాలకు వినియోగించుకోవడం, స్వచ్ఛతా తదితర ప్రజోపయోగకర కార్యక్రమాలకు కౌన్సిల్ ఆమోదంతో ఖర్చు చేసుకోవచ్చని, అయితే గత ప్రభుత్వం స్వపరిపాలనకు చరమగీతం పాడుతూ సీఎఫ్ఎంఎస్‌కు మళ్లించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయన్నారు. దీంతో కనీసం బ్లీచింగ్ కొనటానికి కూడా నిధులు లేక అల్లాడిపోయే పరిస్థితి నెలకొందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఏప్రియల్ ఒకటి నుంచి ఏ మున్సిపాల్టీలో వసూలయ్యే పన్నులు ఆ మున్సిపాల్టీయే ఖర్చు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అమరావతి టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందని, మార్చి పదో తేదీన టెండర్లు ఖరారు చేసి ఆ తర్వాత పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ప్రణాళికాబద్ధంగా అమరావతి నిర్మాణ పనులు చేస్తామన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రాజధాని స్వయం సమృద్ధి ప్రాజెక్టు అని, ఎక్కడా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి అదనంగా ఖర్చు పెట్టడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలు కట్టే పన్నుల నుంచి ఒక్క పైసా కూడా దీనికి వినియోగించడం లేదని వారిపై ఎలాంటి భారం లేదని స్పష్టం చేశారు. అందుకే ప్రపంచ బ్యాంకు, ఈడీబీ, హడ్కో లాంటి సంస్థలు రాజధాని నిర్మాణానికి రుణాలు మంజూరు చేశాయని తెలిపారు. అమరావతి సీడ్ కేపిటల్ నుంచి 16 వ నెంబర్ జాతీయ రహదారికి కలిపే రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి చెప్పారు. వీటి తర్వాత మధ్యలో నిర్మాణం నిలిచిపోయిన సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మాణం కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# స్క్రిప్ట్ ఎవరిచ్చినా... అనుభవించేది ‘రాజా’నే

**అమరావతి,:**వర్గ వైషమ్యాలను రెచ్చగొట్టేలా మాట్లాడడంతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను, ఆయన కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా మాట్లాడిన సినీ నటుడు పోసాని కృష్ణమురళికి కోర్టు రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. అయితే, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ నే తాను మీడియా ముందు చెప్పేవాడినని పోలీసు విచారణలో పోసాని చెప్పారు. ఈ మేరకు నేరాన్ని అంగీకరిస్తూ నేరాంగీ కరణపత్రంపై సంతకం చేశారు. దీనిపై ఏపీ హోం మంత్రి అనిత మాట్లాడుతూ... స్క్రిప్ట్ ఎవరిచ్చినా అనుభవించేది రాజానే అని పోసానిని ఉద్దేశించి అన్నారు. వాక్ స్వాతంత్ర్యం ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని చెప్పారు. అనంతపురంలో జరిగిన ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ లో అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వైసీపీ నేతలకు అనిత వార్నింగ్ ఇచ్చారు. పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా 17 కేసులు ఉన్నాయని తెలిపారు. తాము కక్షపూరితంగా వ్యవహరించలేదని చెప్పారు. పోసాని మాట్లాడిందంతా వీడియోల్లో ఉందని... చేసిన తప్పుకు ఆయన తప్పించుకోలేరని అన్నారు. రెడ్ బుక్ ప్రకారం తాము ముందుకెళితే వైసీపీ నేతలు ఎవరూ రోడ్లపై తిరగలేరని చెప్పారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదని అన్నారు. వైసీపీ హయాంలో పోలీస్ శాఖలో రూ. 900 కోట్ల బకాయిలు పెట్టారని... అవన్నీ తాము తీరుస్తున్నామని చెప్పారు. కూటమిలో అంతర్యుద్ధం వచ్చిందని వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలపై అనిత స్పందిస్తూ... కూటమిలో అంతర్యుద్ధం లేదని, వైసీపీలో అంతర్యుద్ధం రాకుండా చూసుకోవాలని అన్నారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన వారి ఆచూకీ కొన్ని గంటల్లో లభించే అవకాశముంది: మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీ మరికొన్ని గంటల్లో,లభించేఅవకాశముందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్ చేస్తున్నామని తెలిపారు. మనుషుల ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నట్లు చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై ఆయన మాట్లాడుతూ, 5.8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయని అన్నారు. మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లుగా తెలుస్తోందని వెల్లడించారు. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. పనులు వేగంగా జరగడం లేదని కొందరు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కానీ ఎస్-ఎల్‌బీసీ సొరంగంలో లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వాళ్లకు తెలియదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం 200 కిలోమీటర్ల సొరంగం తవ్వినట్లు హరీశ్ రావు చెబుతున్నారని, మరి గత పదేళ్లలో ఎస్ఎల్‌బీసీలో 20 కిలోమీటర్లు కూడా ఎందుకు తవ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో దీనిని పూర్తి చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదేమోనని వ్యాఖ్యానించారు.

## హసనాబాద్ గ్రామంలో రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం




దొర్నాల మండల రిపోర్టర్-ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం 01.03.2025 న దోర్నాల మండలం లోని హసనాబాద్ గ్రామం లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ రైతులకు ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి అవగాహనా కల్పించి, ప్రతి రైతు ఈ సంఖ్య నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం ద్వారా అమలు అయ్యో పథకలైన %ూఎిఅయిఅ%, అన్నదాత సుఖీభవ పథకం, వ్యవసాయ పనిముట్లు, సూక్ష్మ పోషకాలు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, సున్నా వడ్డీ పంట రుణాలు ఇలాంటి పథకాలు రావాలంటే తప్పనిసరిగా నమోదు సంఖ్య చేసుకోవాలని రైతులకు తెలిపారు. కావున ఇప్పటికి నమోదు చేసుకొని రైతులు మీ యొక్క రైతు సేవా కేంద్రం నందు గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పట్టా దారు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ కు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లి నమోదు చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చైతన్య కుమార్, శివ నాయక్ మరియు హసనాబాద్ గ్రామ రైతులుపాల్గొన్నారు.

## కష్టపడిన ప్రతి కార్యకర్త కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు తాను అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా మన కార్యాలయ తలుపులు తెరుచుకొనే ఉంటాయని ఎరిక్షన్ బాబు గారు తెలిపారు. నియోజకవర్గంలో 60 వేలకు పైచిలుకు రికార్డు స్థాయిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు నమోదు జరిగిందని తెలిపారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు గ్రామాలలో ప్రతి సభ్యత్వం తీసుకొన్న ప్రతి ఒక్కరికి కార్డు చేరావేయడంతో పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి తెలియపరచాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి బీసీ కార్పొరేషన్ ఇడి ముప్పూరి వెంకటేశ్వర్లు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):- వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులు ఆర్థిక స్వావలంబన సాధించాలి అని బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముప్పూరి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం సింగరాయకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయమణి, లీడ్ బ్యాంక్ కెనరా బ్యాంక్ మేనేజర్ జి. రామాంజ నేయులు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ లతో బీసీ లబ్ధిదారుల అభివృద్ధి పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెనుకబడిన తరగతులు, కాపు, మేదర, కుమ్మరి వంటి సామాజిక వర్గాల ఆర్థిక పురోభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. సింగరాయకొండ మండలం నుండి 463 దరఖాస్తులలో 71 మంది స్వయం ఉపాధి రుణాలకు అర్హులుగా ఎంపికైనట్లు తెలిపారు. జనాభా ప్రాతిపదికన లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, అందరూ ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక స్థిరత సాధించేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నూతన ఆటో కన్సల్టెన్సీ ఆఫీసును ప్రారంభించిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్) :- సింగరాయకొండ - కందుకూరు రోడ్డు లో వైయస్ఆర్ సీపీ ప్రకాశం జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్. సుల్తాన్ మదీనా ఆటో కన్సల్టెన్సీ ఆఫీసును ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు, వైయస్ఆర్ సీపీ పి ఎ సి సభ్యులు, కొండెపి నియోజకవర్గ ఇంఛార్జి లిడాక్టర్ ఆదిమూలపు సురేష్. కార్యక్రమంలో బత్తుల అశోక్ కుమార్ రెడ్డి గారు మరియు మాదాసి వెంకయ్య గారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు గడపగడపకూ అందిస్తున్న కూటమి ప్రభుత్వం శ్రీనివాసులు నాయుడు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):- ప్రతి నెలా 1వ తేదీన తెల్లవారుజామున వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు వారి గడపదాకా అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీడీపీ జిల్లా లీగల్ న్యాయ విభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు తెలిపారు. మండల పరిధిలోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలో, పింఛన్ దారులకు వితంతు మరియు వృద్ధాప్య ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరాల సుధాకర రావు, సచివాలయం సిబ్బంది యు. మహేష్ బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ మాస ఆరంభ శుభాకాంక్షలు - ఇంచార్జి దద్దాల

కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : ఆదివారం నుంచి రంజాన్ నెల ప్రారంభం కానున్నందున,కఠోర ఉపవాస దీక్ష చేపట్టే ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నా ం.వేసవిలో రంజాన్ దీక్షలు చేసే ప్రతి ఒక్కరూ దైవచింతనతో పాటు, ఆరోగ్యంపై కూడా తగు శ్రద్ధ వహించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను. అల్లాహ్ దయతో ప్రార్థనా, దాతృత్వంతో కూడిన స్వీయ దీక్షలు పూర్తిచేసి,సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం



కనిగిరి రిపోర్టర్ జీ. ప్రసాదరావు (శుభోదయం న్యూస్) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాలు మేరకు ఈరోజు ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం లో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎంఆర్పిఎస్ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వెలిగండ్ల మండలం అధ్యక్షులు గూడూరి శేఖర్ మాదిగ, ఉపాధ్యక్షులు పల్లిపోగు యోహాను మాదిగ, ప్రధాన కార్యదర్శి రాజు మాదిగ, ఎంఎస్పి జుటుకే దానియేలు మాదిగ, జుటికే సుధాకర్ మాదిగ, జుటికే ఏసేబు మాదిగ,పిసిపల్లి మండలం ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి గంగవరపు రోజేష్ మాదిగ,అత్యాల యోహాను మాదిగ,అత్యాల హానోక్ మాదిగ, అత్యాల ఇస్సాకు మాదిగ, హనుమంతునిపాడు ఎం.ఎస్.పి ఇంచార్జ్ జటుకే రామయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొదముల తిమోతి మాదిగ, పామూరు మండలం కో కన్వీనర్ రాచూరి ప్రకాష్ మాదిగ,

## ఉద్యోగ విరమణ ప్రతి గవర్నమెంట్ ఉద్యోగికి తప్పదు ఎంపీడీవో శివశంకరప్ప ఉద్యోగ విరమణ కార్యక్రమంలో వక్తలు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య( శుభోదయం న్యూస్) : ఎంపీడీవో శివశంకరప్ప సేవలు మరువలేనివని, ప్రభుత్వ ఉద్యోగిగా ఆయన అందించిన సేవలు తో అందరి హృదయాలలో నిలిచారని, తన ఉద్యోగ నిర్వహణలో ఎన్ని ఒత్తిడిలో ఉన్న సహనం, ఓర్పు తో చిరునవ్వుతో ఉద్యోగ నిర్వహణ చేశారని, వివాద రహితునిగా మంచి పేరు తెచ్చుకున్నారని అనేకం మంది వక్తలో ఆయన సేవలను కొనియాడారు. ఎంపీడీవో శివ శంకరప్ప శివ శంకరప్ప ఎనిమిది సంవత్సరములు పెనుగొండ మండల అభివృద్ధి అధికారిగా పనిచేసి బదిలీపై సి.కే పల్లి మండలంలో పనిచేస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో రామచంద్రరెడ్డి, డిప్యూటీ సీఈఓ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఎంపీడీవో నరేష్ కృష్ణ, తాసిల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా శివశంకరప్ప ఎన్ని ఒత్తిడిలు వచ్చిన చిరునవ్వుతో వాటిని అధిగమించి ఉద్యోగ నిర్వహణ లో ఎలాంటి వివాదాలు లేకుండా ఉద్యోగం నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని, ప్రభుత్వం ఉద్యోగిగా చేసిన ఉత్తమ సేవలకు దీన్ దయాల్ అవార్డు లభించిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ తనకు లభించిన అవకాశాలతో ఎంతో మంది పేదల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఈ పెన్నుతో ఇంతమందికి డబ్బు లేకుండా ఫ్రీగా పని చేయగలుగుతున్నాం అంటే అది దేవుని ఇచ్చినటువంటి అవకాశం అని, ఉద్యోగాన్ని సక్రమంగా వినియోగించుకోగలగడం మరింత గొప్ప వరంలాంటిదని గొప్ప వ్యక్తుల్లో శివశంకరప్పను చూస్తున్నామన్నారు ఎంతోమందికి హెల్ప్ చేస్తూ ఎంతో మందిని ఒక స్నేహం భావం చూసే వ్యక్తికి సార్థకత స్పష్టంగా కనిపిస్తుంది అని తెలిపారు. అందరిని కలుపుకొని పోయేటటువంటి తత్వము కొందరికే వస్తుంది అది శివ శంకరప్పకు వరప్రసాదముగా ఉందన్నారు. పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. దేవుని ఆశీస్సులు కుటుంబానికి మెండుగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా శివశంకరప్ప దంపతులను పూలమాలలు చాలావాళ్లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివశంకరపు మాట్లాడుతూ నా ఉద్యోగ క్రమంలో సి కె పల్లి మండలంలో అతి తక్కువ కాలం పనిచేసే అవకాశం ఉన్న తనకు సికేపల్లి మండలంలో పనిచేసే అవకాశం కల్పించిన మాజీ మంత్రి ప్రస్తుత రాప్తాడు ఎమ్మెల్యే అవకాశం కల్పించినందుకు ఎంతో రుణపడి ఉంటానని ఆమెకు ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎంపీడీవో కార్యాలయం ఈ ఓ ఆర్ డి, సిబ్బంది, సీ కే పల్లి ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, శివశంకరప్ప బంధువులు స్నేహితులు అభిమానులు తదితరులు పాల్గొని సన్మానించారు.

## నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులు పొందాలి ఉప విద్యాధికారి పద్మప్రియ, ఎంఈఓ సుధాకర్



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య (శుభోదయం న్యూస్ ): నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులు పొందాలని ఉపవిద్యాధికారి పద్మప్రియ, ఎంఈఓ సుధాకర్ లు తెలిపారు. శనివారం ప్రగతి గ్లోబల్ జెన్ సి బి ఎస్ ఇ పాఠశాల 38వ వార్షికోత్సవం వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప విద్యాధికారి పద్మప్రియ, ఎంఈఓ సుధాకర్ లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, షీల్డ్స్, సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ మాట్లాడుతూ చిన్ననాటి స్మృతులను గుర్తుకు చేసుకోవడం జరిగింది. పాఠశాలలో



జరిగే ప్రార్థన, బ్యాండ్ సెట్, తదితర విషయాలను చక్కగా వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు తో ఉన్న అనుబంధాన్ని తెలిపారు. పెనుకొండలో ఇంత చక్కటి వాతావరణంలో సీబీఎస్ఈ పాఠశాల అందుబాటులో ఉండటం పెనుకొండ ప్రజల అదృష్టమని తెలియజేశారు డిప్యూటీ డిఇఒ పద్మప్రియ మాట్లాడుతూ తన ప్రస్థానం మొదలైనది ఒక పాఠశాల ఉపాధ్యాయురాలుగా అని ఎంతో గర్వంగా పేర్కొన్నారు. 36 సంవత్సరాల ఉపాధ్యాయురాలిగా పనిచేసిన తన ప్రస్థానం మొదలైనది ఒక పాఠశాల నుండి అని తన అనుభవాన్ని చక్కగా వివరించారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో రాష్ట్రస్థాయిలో గరిష్టంగా మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్లోబల్ జెన్ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థుల తో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి వచ్చిన రాష్ట్ర హోంమంత్రి అనిత

### పల్లె కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపిన హోంమంత్రి అనిత



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్): అనంతపురం నగరశివారు ప్రాంతంలోని ఆలమూరు రోడ్డు లో ఉన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి రాష్ట్ర హోంమంత్రి వంగల పూడి అనితా , మడక శిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. మాజీ మంత్రి నివాసానికి విచ్చేసిన హోంమంత్రి అనితా కు పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణకిషోర్ రెడ్డి దంపతులు పుష్ప గుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. పల్లె నివాసంలో హోంమంత్రి అనితాకు తే నీటి విందును ఏర్పాటు చేశారు. అక్కడికి విచ్చేసిన పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులను మండల కన్వీనర్లు ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హోంమంత్రి అనితా కు ప్రత్యేకంగా పరిచయం చేశారు. తొలిసారిగా నివాసానికి విచ్చేసిన హోంమంత్రికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పసుపు ,కుంకుమ ,చీరను బహుకరించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో నూతన పోలీస్ స్టేషన్లు ,పోలీస్ సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి హోంమంత్రి అనితా దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పుట్టపర్తి సబ్ డివిజన్ లో ఎస్ ఐ లకు



వాహనాలు లేవని ,వారికి నూతన వాహనాలు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గ పోలీస్ సమస్యల పరిష్కారానికి తప్పకుండా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కి హోంమంత్రి అనితా హామీ ఇచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నూతన పోలీస్ స్టేషన్లు మంజూరు చేస్తామని,సిబ్బంది కొరత తీరుస్తామని హోంమంత్రి తెలిపారు. అనంతరం పల్లె కుటుంబ సభ్యులను అప్యాయంగా పలకరించి వారితో గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుమారుడు వియాన్, వన్స్ అందించిన చాక్లెట్ గిఫ్ట్ లను హోంమంత్రి అనితా కు అందజేశారు. ఆ చిన్నారులను హోంమంత్రి దగ్గరికి తీసుకొని ముద్దాడారు. మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి నివాసాన్ని చూసి అద్భుతంగా ఉందని ప్రశంసించారు.

## సింగరాయకొండ లో కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన హై కోర్ట్ జడ్జి కె మన్మధ రావు గారిని కలిసి సత్కరించిన బచ్చు కోటేశ్వరరావు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):- ప్రకాశంజిల్లా, సింగరాయకొండ లో కోర్టు నిర్మాణానికి మొదటి నుంచి కృషి చేస్తున్న హైకోర్టు జడ్జి డాక్టర్ కె. మన్మధరావు గారిని సింగరాయకొండ బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీకృష్ణ రథం ఎండి శ్రీ బచ్చు కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవాతో సత్కరించారు సింగరాయకొండ లో కోర్టు నిర్మాణం పూర్తి అయితే సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి, కొండపి, పొన్నలూరు ఈ 5 మండలాల ప్రజలు ఒంగోలు, కందుకూరు వెళ్లి పడిగాపులు పడాల్సిన పని ఉండదు...వ్యయ ప్రయాసలు తగ్గుతాయి. ఈయన వెంట పొత్తూరు రమేష్ కొలపర్తి సురేంద్ర కులపర్తి కళ్యాణ్ తదితరులు ఉన్నారు

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



సంగెం (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నేడు మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ లు హాజరై మాట్లాడుతూ మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఉద్యమంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరులో అమరులైన అమరవీరులకు వర్గీకరణను అంకితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమరుల సాక్షిగా రిజర్వేషన్ల వర్గీకరణలో సవరణ చేసి న్యాయ బద్ధంగా శాస్త్రీయంగా లుగా నాలుగు కేటగిరీలు గా చేసి లలో ఉండే 59 ఉపకులాలకు వారి జనాభా తామాషా ప్రకారం ఎవరి వాటా వారికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుండేటి బాబు మాదిగ మాజీ సర్పంచ్ సంగెం,శరత్ గౌడ్ సంగెం మాజీ ఉపసర్పంచ్,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు మాదిగ,వేల్పుల ఆంజనేయులు మాదిగ,మెట్టుపల్లి ఏలియా మాదిగ,చిర్ర బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు



సంగెం(శుభోదయం న్యూస్): పరకాలఎం ల్ ఏ రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సంగెం మండలంలో మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి ఆధ్వర్యంలోమండలకోర్ కమిటీ సభ్యులు నల్లబెల్లి, బాల్ నాయక్ తండా, నార్లవాయి, ముమ్మడివరం గ్రామాల్లో గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాలు జరిగాయి. ఇట్టి సమావేశం లో 14నెలలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రజాసంక్షేమ పథకాలగురించి ప్రజల్లో ముమ్మర ప్రచారం చేయాలనీ, ప్రభుత్వం పై బి ఆర్ స్ చేసే దుష్ప్రచారం లను తిప్పికొట్టాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానాలు 100కు 100%గెలుపే లక్ష్యం గా పనిచేయాలని పలు అభివృద్ధి పనులు చేయాలనీ తీర్మాణాలు చేయడం జరిగింది. ఈ సమావేశం లో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గం అధికార ప్రతినిధి జనగాం రమేష్, మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, నర్సింహానాయక్,మడత కేశవులు, కందకట్ల నరహరి, హరిబాబు, గుగులోత్ వీరమ్మ,ఇండ్ల రవి, బి కిషోర్ యాదవ్, ఆగపాటి రాజు, జగన్నాధచారి,విలేసాగరం వెంకన్న,ఎండీ పాషా,గోపతి రవి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షులుగా "డాక్టర్ కే అశోక్ కుమార్"






మేడిపల్లి మార్చ్ 1, (శుభోదయం న్యూస్) రిపోర్టర్ బైరెడ్డి సందీప్ రెడ్డి : "వైద్యో నారాయణ హరి" అని పెద్దలు చెప్పినట్లు ఎంతోమంది పేద మధ్య తరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ..అశేష ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ జనరల్ కేర్,క్రిటికల్ కేర్ వైద్యులు,అపెక్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె అశోక్ కుమార్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎస్వీఎం హోటల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ సహకారంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ శ్రీధర్ కస్తూరి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి,ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి అశోక్,రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి దయాల్ సింగ్, ఐఎంఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీనివాస్ పాల్గొని ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడిగా డాక్టర్ కే అశోక్ కుమార్, సెక్రటరీగా డాక్టర్ వి శ్రీనివాస్,ట్రెజరర్ డాక్టర్ బి సౌజన్య రెడ్డి,ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్ సి రెడ్డి, డాక్టర్ ఎం వి ప్రసాద్,జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రమేష్,డాక్టర్ వి కార్తీక్ రావు,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డాక్టర్ బి వెంకట్రావు,డాక్టర్ కే వెంకట్ నాగేందర్ రెడ్డి,డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ పి అశోక్ కుమార్,డాక్టర్ జె మణి రెడ్డి,డాక్టర్ బి వెంకటేశ్వర్లు, మహిళా రిప్రెసెంటివ్స్ గా డాక్టర్ మాధవి,డాక్టర్ డి ఆశాకుమారి, డాక్టర్ వైశాలి,డాక్టర్ నస్రీన్ ఫాతిమా ఎన్నిక కాబడి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు డాక్టర్ కే అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల చేత దేవతలుగా పోల్చబడుతూ అపార గౌరవాన్ని అందుకుంటున్న డాక్టర్లు నేడు తమ వృత్తిలో అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటున్నారని, అనునిత్యం ఒకవైపు ప్రజల ప్రాణాలను రక్షిస్తూ.. మరోవైపు అనేక సమస్యలతో వైద్యులు చితికి పోతున్నారని,అలాంటి వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అండగా ఉంటుందని,వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తూ, మరోవైపు యువ వైద్యులకు ఉత్తమమైన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ,చిన్న,పెద్ద తేడా లేకుండా వృద్ధులందరి సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథంలో నడిపించేందుకు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని,"మానవసేవే మాధవ సేవ'గా ప్రతి ఒక్కరూ సేవా భావంతో పనిచేయాలని డాక్టర్ కే అశోక్ కుమార్ అన్నారు.

## ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ శాసనమును మాదిగ అమరవీరులకు అంకితం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): మార్చి ఒకటవ తేదీన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖనిలోని మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ ఉమ్మడి జిల్లా, పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు కొవ్వొత్తులు వెలిగించి పువ్వులు వేసి వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించినాము కనుకుంట్ల సమ్మయ్య మాట్లాడుతూ తెలబండ్ల రవి మాదిగ, సురేంద్ర మాదిగ దామోదర మాదిగ మహేష్ మాదిగ భారతి మాదిగ లు మాదిగ జాతి కోసం ప్రాణ త్యాగం యది చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాలు గత 30 సంవత్సరాలుగా మాదిగ దండోరా ఉద్యమం ఒక యుద్ధ పోరాటమే చేసినది. మాదిగల అంతిమ లక్ష్యం ఎస్సి ఏబిసిడి వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ శాసనం చేసినది. అదేవిధంగా భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ శాసనం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి వర్గీకరణ ఏకసభ్యస కమిషన్ గారికి సబ్ కమిటీ మంత్రివర్యులకు కృతజ్ఞ అభివందనాలు తెలియజేస్తూ వర్గీకరణ ద్వారానే మా మాదిగ జాతి ఉప కులాలు బాగుపడితే అభివృద్ధి పడతాయి ఇందుకోసం అశులు బాసిన మాదిగ అమరవీరులను తలుచుకుంటూ యొక్క ఏబిసిడి వర్గీకరణ శాసనాన్ని వారికి అంకితం ఇస్తున్నాము అదేవిధంగా మాదిగ అమరవీరుల ఆశయాలను ముందుకు కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనకుట్ల సమయ మాదిగ జిల్లా అధ్యక్షులు చంటి మల్లేష్ మాదిగ, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పులేటి శంకర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల నారాయణ మాదిగ కార్పొరేషన్ అధ్యక్షులు కోడిదిల వెంకటేష్ మాదిగ. మంథని నియోజకవర్గం నియోజకవర్గం ఇన్చార్జి చాట్ల సందీప్ మాదిగ, విద్యార్థి విభాగం నాయకులు కుంటాల కిషన్ మాదిగ, బొడ్డు రవి మాదిగ అంతర్ గ్రామ్ మండలాధ్యక్షుడు ఉప్పులేటి సమ్మయ్య మాదిగ, అడ్లూరి నగేష్ మాదిగ , ఉప్పులేటి శేఖర్, రాకేష్ మాదిగ కబీర్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్ మండలం లో దొంగల బీభత్సం

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ కి పాల్పడ్డ దొంగలు. నార్లపల్లి భూమయ్య అనారోగ్య కారణాలతో గత పది రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లారు. శనివారం ఇంటికి తిరిగి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లో ఉన్న నగదు బంగారం కనిపించకపోవడంతో ఆందోళన చెంది బీర్కూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు బీర్కూర్ ఎస్ఐ రాజశేఖర్ ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కన్నాయి గూడెం మండలం లో విస్తృతం పర్యటించిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):ములుగు నియోజకవర్గం కన్నాయిగూడెం మండలంలో పర్యటనలో భాగంగా తడకల జగన్ కుమార్తె వివాహం ఇటీవలే జరగగా నూతన దంపతులను ఆశీర్వదించి, సింగారం గ్రామానికి చెందిన మడప బుమయ్య కూతురు అయిన మధుప్రియ అనారోగ్యా కారణాలతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు, బుట్టాయిగూడెం(కొత్తూరు) గ్రామానికి చెందిన కుమ్మరి నాగయ్య ఇటీవలే (పురుగు) మందు తాగి మరణించగా వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారుసింగారం గ్రామంలో మిర్చి రైతు కల్లాలని పరిశీలించి రైతులతో ముచ్చటించి రైతులు మాట్లాడుతూ ఎకరానికి మూడు లక్షల వరకు ఖర్చు అయిందని ఇప్పుడున్న మార్కెట్ ధర 12,13 వేలు ఉండగా రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దీనిని పరిగణలోకి తీసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండలానికి చెందిన జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ నాయకులు మహిళా నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు -తెలిపినఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్.

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తనయుడు అమిత్ రెడ్డికి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమిత్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన కోరారు.

## గుండెపోటుతో మరణించిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



జిన్నారం : (శుభోదయం న్యూస్)బొల్లారం మున్సిపల్ పరిధిలోని "శ్రీ శక్తి ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్"కంపెనీలో గత కొన్ని సంవత్సరాలుగా కృష్ణారావు అనే కార్మికుడు పని చేయడం జరుగుతుంది.. కార్మికుడు ఆ కంపెనీలో పనిచేస్తుండగా ప్రమాదశవత్తు గుండెపోటు రావడం తో అక్కడి కంపెనీ యజమాన్యం దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లగా అతను చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించడం జరిగింది.. కృష్ణారావు కుటుంబ సభ్యులు ఒకటే సారి షాక్ గురై అతని భార్య పిల్లలు కుటుంబ సభ్యులందరూ గుండె పగిలేలా బాధపడడం జరిగింది. కంపెనీ యాజమాన్యం కృష్ణారావు అనే కార్మికునీ కుటుంబానికి తగ్గిన న్యాయం చేయకపోవడంతో, కార్మికులకు ఎవరైతే న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్,కు స్థానికంగా ఉన్న నాయకులను ఆశ్రయించడం జరిగింది. వెంటనే స్పందించిన రవి సింగ్, స్థానిక బిజెపి నాయకుడు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మాజీ చైర్మన్ నవీన్ రెడ్డి, తో కలిసి మేనేజ్ మెంట్ తో మాట్లాడి చనిపోయిన కార్మికుని కుటుంబానికి తగిన న్యాయం జరగాలని వాళ్ళ కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇప్పించాలని పలుమార్లు యజమాన్యంతో చర్చించి, 9 లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది. మరణించిన కార్మికుడు కృష్ణారావు కుటుంబ సభ్యులు మాకు న్యాయం చేసిన మీ పెద్దలందరికీ మా కుటుంబ సభ్యుల తరఫున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సీజీఆర్‌కు కట్ట మైసమ్మ తల్లి జాతరకు ఆహ్వానం



జిన్నారం : (శుభోదయం న్యూస్)జిన్నారం మండలం, గడ్డపోతారం మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల 9 నుంచి 11 వరకు నిర్వహించనున్న కట్ట మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ అధినేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 9న కట్ట మైసమ్మ జాతర, 10, 11వ తేదీల్లో ఎల్లమ్మ జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో గ్రామస్తుల సహకారంతో జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, అమ్మవారి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తులందరూ జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిన్న పాపని కుమార్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు మద్దూరి పెంటేష్, లక్ష్మణ్ రావు, దేవయ్య, నారబోయిన కుమార్, నాగరాజు, నారబోయిన శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను అభినందించి వారి విజయాన్ని ప్రసంసించిన ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి పృధ్విరాజ్



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)స్టూడెంట్ రీసెర్చ్ స్టడీ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ప్రథమ స్థాయిలో ఎంపికైన పటాన్చెరువు అరబిందో డిగ్రీ కాలేజ్ విద్యార్థులువిద్యార్థులకు రాష్ట్రస్థాయి ప్రదర్శన ప్రస్టేషన్ కావలసిన బ్లేజర్లను అందజేసిన మాదిరి పృథ్వి రాజుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్" రాష్ట్రస్థాయి పోటీలకు, పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధికంగా ఎంపికై రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సంపాదించింది అని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ కళాశాల నుండి మొత్తం 12 రీసెర్చ్ స్టడీ ప్రాజెక్టులు సమర్పించగా, వాటిలో 11 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని, ఇది రాష్ట్రంలోనే అత్యధికంగా ఎంపికైన ప్రాజెక్టులుగా నిలిచాయని తెలియజేశారు. ఈ నెల 4, 5, మరియు 6 తేదీలలో, ఈ కళాశాల నుంచి 60 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారని, విద్యార్థుల ఘనతను గమనించి పటాన్‌చెరు ఎండిఆర్ ఫౌండేషన్ అధినేత మాదిరి పృథ్వీరాజ్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అంతేకాక, రాష్ట్రస్థాయి ప్రజెంటేషన్‌కి అవసరమైన బ్లేజర్లను విద్యార్థులకు అందజేసి, వారి విజయాన్ని ప్రశంసించారు. ఈ అద్భుతమైన విజయంలో కీలక పాత్ర పోషించిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అంకితభావంతో శ్రమించినందుకు ఎండియర్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది.

# నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేసుకున్న అనంతరం కోలుకుంటున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ ఉన్నారు.

## సిసి రోడ్డు పనులను సందర్శించిన బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్



అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోగల పటేల్ గూడా మున్సిపల్ భవనం పక్కన గల రోడ్డును మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ప్రోత్సాహంతో మరియు పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి సహకారంతో ఈరోజు సిసి రోడ్డు వేయడం జరుగుతుంది. ఈ



పనులను అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ వారి మిత్రులతో సందర్శించి ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఈ ఒక్క రోడ్డును మెదక్ ఎంపీ రఘునందన్ రావు గెలిసిన వెంటనే ఈ ఒక్కరోడ్డు సందర్శించి మున్సిపల్ ఉన్నత అధికారులతో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తో మాట్లాడి వెంటనే నిధులు మంజూరు చేయించడం జరిగింది అని అన్నారు.ఈ రోడ్డును గతంలో ఉన్న కిష్టారెడ్డిపేట్ సర్పంచ్ దొంతి ప్రమీల రాములు ముదిరాజ్ సహకారంతో ఫార్మేషన్ రోడ్డును గ్రామస్తుల సహకారంతో కృష్ణవేణి స్కూల్ కు సంబంధించిన స్థలాన్ని స్కూల్ యజమానులతో మాట్లాడి మేము ఈ యొక్క రోడ్డును కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఫార్మేషన్ రోడ్డును ఈర్ల రాజు ముదిరాజ్ ముందుండి ఈ ఫార్మేషన్ మట్టి రోడ్డును వేయించారు. నాతో పాటు చిన్న రొయ్యల శ్రీనివాస్ ముదిరాజ్ కొడకంచి జగన్ ముదిరాజ్ కొడకంచి యాదయ్య ముదిరాజ్ రొయ్యల రాజు ముదిరాజ్ కంజర్ల నర్సింగరావు మరియు గ్రామ యువకుల సహకారంతో చేయించడం జరిగింది.దీనికి అప్పటి సర్పంచ్ దొంతి ప్రమీల రాములు ముదిరాజ్ వారి పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు మాకు మా గ్రామానికి అందించారని అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ అన్నారు.అప్పటి రోడ్డును ఈరోజు సిసి రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్లుతో మాట్లాడుతూ ఈ రోడ్డు సుమారు 10 నుండి15 కాలనీల ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది కావున చాలా నాణ్యతతో ఈరోడ్డును వేయాలని ఈర్ల రాజు ముదిరాజ్ కాంట్రాక్టర్ ను కోరారు.ఈ సిసి రోడ్డు పనులకు సహకరించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డికి మరియు అమీన్పూర్ మున్సిపల్ ఉన్నతాధికారులకు మా పటేల్ గూడ గ్రామం తరఫున మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8 స్ఫూర్తితో ముందుకు సాగుదాం. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

### పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి



రామగుండం మండలం రిపోర్టర్– తిరు, (శుభోదయం న్యూస్) తేదీ 01:03:2025 నాడు గోదావరిఖని కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా హాజరైన పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా పోరాట దినం ఆవిర్భవించి నేటికీ 114 సంవత్సరాలు అయింది. పనిగంటల తగ్గింపు కోసం పని స్థలాల్లో కనీస వసతుల కోసం మెరుగైన వేతనాలు కావాలని ఓటు హక్కు కోసం 1850 దశకం తర్వాత కాలంలో మహిళలు పోరుబాటపట్టారు. ఆనాడు ఎంతోమంది మహిళలు వీర మరణం పొందారు. నేడు భారతదేశంలో మహిళలపై అనేక రకాల దాడులు, పరువు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న



దుస్థితి ఉన్నది. నిర్భయ లాంటి ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నా ప్రభుత్వాలు నామమాత్రపు చట్టాల పేరుతో చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉన్నది. మార్చి 8 అంతర్జాతీయ పోరాట దినం స్ఫూర్తితో సమాజంలో కులరక్కసిని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న ప్రజల్లో అసమానతలను అనైక్యతను సృష్టించడమే గాక మహిళలపై మరింత అణచివేతకు హింసకు పురుగల్పే మనువాద భావజాలాన్ని మహిళలపై జరుగుతున్న దాడులకు హత్యలకు వ్యతిరేకంగా మహిళలోకం నడుం బిగించాల్సిన సమయం వచ్చింది. ఆడదంటే అబల కాదు సబల అని సవాల్ చేస్తూ మార్చి 8 స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. మార్చి ఒకటి నుండి 8 వరకు సభలు ప్రదర్శనలు జరపాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాల్లు స్వరూప, స్పందన, రజిత , జీవన, స్వరూప ఊడిగమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్ ఐఏఎస్ పరికిపండ్ల నరహరి ఘనంగా జన్మదిన వేడుకలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్) పరికిపండ్ల నరహరి.. ఐఏఎస్ మధ్యప్రదేశ్ గారి 50 పుట్టినరోజును పురస్కరించుకొని ఆలయ ఫౌండేషన్ వాలంటీర్ లంక సురేష్ ఆధ్వర్యంలో 11వ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్య జరించడం జరిగింది.. ఈ కార్యక్రమం ముఖ్య అతిధి గా ఆలయ ఫౌండేషన్ సీఈవో తిట్ల రమేష్,బాబు,బొంకురి మధు, కేక్ కట్ చేశారు,అనంతరం స్వీట్,పండ్లు పంపిణి చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నాగార్జున, లంక సురేష్, సుకుమార్, వినీత్, శ్రీనివాస్, వెంకటేష్, సతీష్, సాగర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మార్చి 15 లోపు బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

### వి-హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు 100 మంది మహిళలను ఎంపిక చేయాలి

### డి.ఆర్.డి.ఏ,సిబ్బంది పని తీరుపై సంబంధిత డి.పి.ఎం.లు,ఏపీ.ఎం లతో రివ్యూ





సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్) జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్ నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటి వరకు 90% మేర రుణాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 10% బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ మార్చి 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 1.34% ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని 1% లోపు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రీ నిధి రుణాల రికవరీ 72% నుంచి 80% పెంచడం పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ, డైరీ ఇటువంటి పెద్ద పెద్ద యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీ- హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లాలో వందమంది మహిళలను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు . ముత్తరం మండలంలోని మిర్చి యూనిట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా 7.5 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కోసం క్లాత్ వారం రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, విద్యార్థుల కొలతలు సరిగ్గా తీసుకొని నాణ్యతతో కూడిన యూనిఫాం విద్యార్థులకు అందేలా మహిళా సంఘాల ద్వారా కుట్టు పని జరగాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మంథని మండలంలోని సిరిపురం, శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ కు మూడు పోలీస్ జాగిలాలు నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్) నేరాల నియంత్రణలోనార్కోటిక్,ఎక్సప్లోసివ్ గుర్తింపు లో పోలీస్ జాగిలాల పాత్ర చాలా కీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ పరేడ్ పూర్తి చేసుకొని మూడు జాగిలాలు అందులో మూడు డాగ్స్ నార్కొటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపు లో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్ ప్లోజివ్ గుర్తింపు లో, ట్రాకర్ డాగ్ (టైసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడం లో సంవత్సరకాలం శిక్షణ పొంది కమిషనరేట్ కు రావడం జరిగింది. డాగ్స్, డాగ్స్ హాండ్లర్స్ ఈరోజు సీపీ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూనేరాల నియంత్రణలోపోలీసులకు జాగిలాలు ఎంతోసహకరిస్తాయని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరం జరిగిన చోట పరిసరాల్లో వాసన చూసి నిందితులు, అనుమానితులను,నేరస్తులను త్వరగా గుర్తించడానికి జాగిలాలను ఉపయోగించడం జరుగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవడంలో మరియు ఎక్స్లోజివ్స్, బాంబ్స్ ను గుర్తించిన విధంగానే డ్రగ్స్, గంజాయిని ట్రేస్ చేసేందుకు ఈ నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ కీలక పాత్ర ఉంటుందని సీపీ గారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ లు వామనమూర్తి,శ్రీనివాస్,మల్లేశం, సంపత్, సిసి హరిష్, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివుని దర్శించుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు



అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)పటాన్చెరువు పట్టణంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి మహాదేవుని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు శివ స్వామి పూజలో పాల్గొన్నారు ఎంపీ రఘునందన్ రావు పిఏ సంతోష్ గౌడ్ శివ స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొని శ్రీ



భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కోల్కూరి రాజశేఖర్ రెడ్డి, పటాన్చెరువు టౌన్ అధ్యక్షులు ఆనందరెడ్డి,తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు రాము గౌడ్, మరియు పటేల్ గూడ హరివిల్లు టౌన్షిప్ సొసైటీ అధ్యక్షులు కోల రాజు,మాజీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి,అడవిలో కాలనీ శ్రీ వీరహనుమాన్ దేవాల కమిటీ అధ్యక్షులు నారాయణ,బిజెపి నాయకులు వెంకటేష్,రంజిత్, తిరుపతిరెడ్డిలు, పాల్గొన్నారు.

## రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరించిన టీపిసిసి సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను శనివారం సాయంత్రం తౌహీద్ మస్జిద్ రామచంద్రపురం లో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ ఘని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గని, అబ్దుల్ ఖదీర్, చాంద్ పాషా,ఎండి నజీర్, ఫయాజ్, సద్దాం, అబ్దుల్ అలీమ్, వసీం, సోఫియాన్, అక్బర్, ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

# చట్టసభలకూ పరిమితులు!

## (విశ్లేషణ)

నిబద్ధత, సచ్ఛీలత, నిబంధనలపట్ల సంపూర్ణ అవగాహన కలిగినవారి సారథ్యంలో చట్టసభలుంటే అలాంటిచోట ఆరోగ్యవంతమైన చర్చలు జరుగుతాయి. ప్రజాస్వామ్యానికి ఆ సభ తలమానికమవు తుంది. కానీ అధికార పక్షానికి వంతపాడేవారు, వారి ఇష్టారాజ్యానికి పక్కతాళం వేసేవారు అధ్యక్ష స్థానాల్లో కూర్చుంటున్నారు. తాము ఎవరికీ జవాబుదారీ కాదన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అలాంటి బాపతు నేతలకు ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు. తనను బిహార్ శాసనమండలి నుంచి బహిష్కరించటాన్ని సవాలుచేస్తూ ఆర్జేడీ సభ్యుడు సునీల్ కుమార్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అంగీకరిస్తూ ఆయన్ను తక్షణం సభలోకి అనుమతించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సభ్యుల అనుచిత ప్రవర్తనకు తగిన శిక్ష ఉండాలితప్ప మితిమీరకూడదని తేల్చిచెప్పింది. నిరుడు మార్చిలో గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలోనూ, ఆ తర్వాత ఆ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంలోనూ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై సునీల్ కుమార్ సింగ్ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారన్నది అభియోగం. పాము కుబుసం విడిచినట్టు తరచు రాజకీయ అభిప్రాయాలు మార్చుకోవటం నితీశ్‌కు అలవాటని, ఇప్పటికి తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రి అయినా ఎమ్మెల్యేగా ప్రజలనుంచి ఎన్నిక కాలేదని సునీల్‌కుమార్ సింగ్ విమర్శించారు. అధికారమే పరమావధిగా ఒకసారి యూపీఏ, మరోసారి ఎన్డీయే కూటములతో చెలిమి చేయటాన్ని ఎద్దేవా చేస్తూ ఆయన్ను 'పాల్టూరామ్' అని హేళన చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి నివేదించారు. సునీల్ తప్పు చేశారని ఎథిక్స్ కమిటీ నిర్ధారించి సభా బహిష్కారానికి సిఫార్సుచేసింది. శాసనమండలి దీన్ని ఆమోదించి ఆయన్ను బహిష్కరిస్తూ తీర్మానించింది. మన రాజ్యాంగం కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థల మధ్య అధికారాల విభజన చేసింది. చట్టసభలకు ప్రత్యేక హక్కులుంటాయని, వాటి కార్యకలాపాల్లో లేదా నిర్ణయాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోరాదని సభాధ్యక్షులు భావిస్తుంటారు. ముఖ్యంగా ఫిరాయింపులపై వచ్చే ఫిర్యాదుల్ని ఎటూ తేల్చకుండా వదిలేస్తూ తమను ప్రశ్నించరాదంటున్నారు. చిన్న చిన్న కారణాలకు కూడా విపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయటం, బహిష్కరణ వేటు వేయటం వంటివి రివాజయ్యాయి. కేవలం పాలకపక్ష ప్రయోజనాలను నెరవేర్చటం కోసమే స్పీకర్లు ఇలా ఇష్టాను సారం ప్రవర్తిస్తున్నారు. నిజమే... రాజ్యాంగంలోని **212(1)** అధికరణ ప్రకారం చట్టసభల కార్యకలా పాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణతో ఆ కార్యకలాపాల చెల్లుబాటును న్యాయ స్థానాల్లో సవాలు చేయటానికి వీల్లేదు. నిర్వహణ సంబంధమైన అంశాల్లో న్యాయస్థానాల జోక్యంనుంచి చట్టసభలకు ఇది రక్షణనిస్తుంది. అయితే ఆ కార్యకలాపాల్లో భాగంగా తీసుకునే నిర్ణయాల్లో రాజ్యాంగ విరుద్ధత కనబడినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందన్నది నిపుణుల వాదన. తాజా కేసులో జరిగింది ఇదే. సునీల్ కుమార్ సింగ్ పిటిషన్‌కు అసలు విచార ణార్హత లేదని, **212(1)** అధికరణ న్యాయవ్యవస్థ జోక్యాన్నుంచి తమకు రక్షణనిస్తున్నదని శాసన మండలి తరఫు న్యాయవాది వాదించారు. సర్వోన్నత న్యాయస్థానం దీన్ని అంగీకరించలేదు. చట్ట సభల కార్యకలాపాలు వేరు, అందులో తీసుకునే నిర్ణయాలు వేరు అని స్పష్టం చేసింది. చట్టసభల నిర్ణయాలు వ్యక్తుల ప్రాథమిక హక్కుల్ని ప్రభావితం చేసినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందని తెలిపింది. అంతేకాదు... సునీల్‌కుమార్ సింగ్‌ను బహిష్కరిస్తూ తీసు కున్న ఎథిక్స్ కమిటీ నిర్ణయం పాలనాపరమైన చర్యే తప్ప శాసనవ్యవస్థ కార్యకలాపంగా పరిగణించలేమని తేల్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూడిన చట్టసభ నియంత పోకడలు పోకూడదు. మెజారిటీ ఉందన్న సాకుతో విపక్ష సభ్యుల గొంతు నొక్కడానికీ, వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించటానికీ ప్రయత్నించకూడదు. ఆ పరిస్థితులు తలెత్తితే న్యాయస్థానాలుమౌనంగా ఊరుకోబోవని తాజా తీర్పు తేటతెల్లం చేసింది. చట్టసభ కార్యకలాపాలు సాఫీగా సాగటానికి అనువైన నిబంధనలు రూపొందించుకొనేందుకు రాజ్యాంగంలోని **208**వ అధికరణ అధికారమిస్తోంది. సభ క్రమశిక్షణగా నడవటానికి ఎలాంటి నిబంధనలుండాలో, వాటిని ఉల్లంఘించినప్పుడు ఏయే చర్యలు తీసుకోవాలో ఈ నిబంధనలు నిర్దే శిస్తాయి. అయితే నిబంధనల అమలు పర్యవేక్షణకు ఏర్పడిన కమిటీలు తీసుకునే నిర్ణయాలు పాలనాసంబంధ పరిధిలోకి వస్తాయని గుర్తించటం తప్పనిసరని తాజా తీర్పు చెబుతోంది. ఆ నిర్ణయాలకు మెజారిటీ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో దీనికి సంబంధం లేదు. ఒక చర్యకు ప్రతిగా తీసుకునే ఏ నిర్ణయమైనా హేతుబద్ధతకూ, తార్కికతకూ లోబడివుండటం అవసరం. పిచ్చు కపై బ్రహ్మాస్త్రం తరహాలో అధికారం ఉంది కదా అని ఏమైనా చేస్తామంటే ప్రజాస్వామ్యంలో చెల్లదు. చట్టసభలు ఇష్టానుసారం వ్యవహరించే రోజులు పోయాయి. సభానిర్వహణ సవ్యంగా జర గటం, క్రమశిక్షణ కట్టుతప్పకుండా చూడటం అవసరమే. కానీ అందుకోసం అమలుచేసే చర్యలు అతిగా ఉండకూడదు. సభ్యులు పరిధి మీరారని భావించినప్పుడు అభిశంసించడం, మందలించడం, నిర్దిష్ట కాలానికి సభనుంచి సస్పెండ్ చేయడంవంటి అవకాశాలున్నాయి. కానీ విచక్షణ మరిచి నేరుగా బహిష్కరణ వేటు వేయటం అతిగా వ్యవహరించటమే అవుతుంది. ఎథిక్స్ కమిటీల నిర్ణ యాలు పాలనానిర్వహణ కిందికే వస్తాయని, వాటిపై న్యాయసమీక్ష తప్పదని సుప్రీంకోర్టు నిర్ణయించటం హర్షించదగ్గది. నియంతృత్వ పోకడలు పోయే పాలకపక్షాలకు ఈ తీర్పు చెంపపెట్టు.

# ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఆరు డిగ్రీలు పెరగొచ్చు

- ఈ నెల రెండో వారం నుంచి పెరుగుదల
- ఐఎండీ హీట్ వార్నింగ్
- అసాధారణంగా పెరగనున్న ఉష్ణోగ్రతలు
- పలు రాష్ట్రాల్లో 40 డిగ్రీలను దాటే అవకాశం
- గోధుమ పంటపై ప్రభావం
- అధిక టెంపరేచర్తో దిగుబడి తగ్గే ఛాన్స్



న్యూఢిల్లీ :మార్చిలో భానుడు తన ప్రతాపాన్ని చూపనున్నాడు. సాధారణానికి మించి అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలున్నాయి. దీంతో ఈ నెల అత్యంత హీట్ 'మార్చి'గా నిలవనున్నది. ఈనెలలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటీగ్రేడుకు చేరే అవకాశమున్నది. కొన్ని రాష్ట్రాల్లోనైతే దానికి మించి నమోదయ్యే పరిస్థితులున్నాయి. భారత వాతావరణ సంస్థ(ఐఎండీ) ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఉష్ణోగ్రత ప్రభావం గోధుమ పండించే ప్రాంతాలపై తీవ్రంగా పడనున్నది. అక్కడ ఉష్ణోత్రలు మరింతగా పెరగొచ్చని ఐఎండీ అధికారుల అంచనా.

అక్కడ సాధారణం కంటే 6 డిగ్రీలు ఎక్కువే..!

మార్చి రెండోవారం నుంచి ఉష్ణోగ్రతలు పెరగొచ్చని అంచనా. ఈనెల ముగిసేనాటికి అనేక రాష్ట్రాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటీగ్రేడ్కు మించి నమోదయ్యే అవకాశాలున్నాయని అధికారి చెప్పారు. మధ్య, ఉత్తర భారత్లోని గోధుమను పండించే ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఆరు డిగ్రీలు పెరగొచ్చని మరొక అధికారి వివరించారు. 'మార్చి నెల గోధుమ, శనగ, రాప్సీడ్ పంటలకు అనుకూలంగా ఉండదు. పంటలు వేడి ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశమున్నది' అని తెలిపారు. గోధుమ, శనగ, రాప్సీడ్ వంటి శీతాకాల పంటల సరైన పెరుగుదలకు తక్కువ ఉష్ణోగ్రతలు అవసరం. కానీ, మార్చి నెలలో ఐఎండీ హీట్ వార్నింగ్తో ఈ పంటల దిగుబడి తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. 2022లోనూ ఇవే పరిస్థితులు ఎదురయ్యాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉష్ణోగ్రతలు పెరగటంతో గోధుమ దిగుబడి తగ్గింది. దీంతో ఎగుమతులపై భారత్ నిషేధం విధించాల్సిన పరిస్థితు ఏర్పడ్డాయి.

'గోధుమ దిగుబడికి తీవ్రమైన ముప్పు'

మార్చిలో నమోదయ్యే అధిక ఉష్ణోత్రలు గోధుమ దిగుబడికి తీవ్రమైన ముప్పు ను కలిగిస్తాయని వాతావర ణ శాఖకు చెందిన ఇద్దరు అధికారులు హెచ్చ రించా రు. ప్రపంచంలో రెండో అతిపెద్ద గోధుమ ఉత్ప త్తిదారుగా ఉన్న భారత్లో గతమూడేండ్లుగా పంట దిగుబడి పేలవంగా ఉన్నది. దీంతో దేశంలో గోధుమ కొరతను పూడ్చటానికి భారత్ ఇతర దేశాలపై ఆధారపడా ల్సి వస్తున్నది. ఇందుకు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, దీనిని నుంచి బయటపడ టానికి ఈ ఏడాది పంట దిగుబడి పైనే భారత్ ఆశలు పెట్టుకున్నది. కానీ, అధిక ఉష్ణోగ్రతలపై ఐఎండీ హెచ్చ రికలు ఇప్పుడు ఆందోళనను కలిగిస్తున్నాయి. 'ఈ ఏడాది మార్చి అసాధా రణ వేడి నెలగా ఉండబోతున్నది. ఈనెలలో ఎక్కువ భాగం కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి' అని ఐఎండీకి చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

# ఉక్రెయిన్ అతిపెద్ద సమస్యల వలయంలో దాన్ని నుంచి గట్టెక్కడం అసాధ్యం



ఒకరు అగ్రరాజ్యానికి అధినేత, ఇంకొకరు యుద్ధాన్ని ఎదుర్కొంటున్న దేశానికి అధ్యక్షుడు. వాళ్లిద్దరి మధ్య వాగ్వాదం ప్రపంచమే నివ్వెరపోయేలా చేసింది. అధికారిక సమావేశంలో మీడియా ముందే వాగ్వాదానికి దిగారు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ.. దీంతో వైట్‌హౌస్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది.. డొనాల్డ్ ట్రంప్, జెలెన్స్కీ ఇరువురు నేతలు కూడా తగ్గేదే లేదంటూ.. మీడియా ఎదుటే ఒకరిపై ఒకరు విమర్శలు సంధించుకున్నారు. శాంతియుత దౌత్య చర్చలకు వేదికగా నిలిచే ఓవల్ కార్యాలయంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపాయి. ఖనిజాల ఒప్పందమే ప్రధాన అజెండాగా డొనాల్డ్ ట్రంప్, జెలెన్స్కీ వైట్ హౌస్‌లో భేటీ అయ్యారు. చర్చల అనంతరం అధ్యక్ష కార్యాలయం ఓవల్ ఆఫీస్‌కు చేరుకున్న ఇరువురు నేతలు..మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. 'జెలెన్స్కీ.. ఒప్పందం కుదుర్చుకో.. లేదంటే మేం బయటకు వెళ్లిపోతాం" అంటూ ట్రంప్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉక్రెయిన్ అతిపెద్ద సమస్యల వలయంలో చిక్కుకుందన్న ట్రంప్.. దాన్ని నుంచి గట్టెక్కడం అసాధ్యమని హెచ్చరించారు. దానికి జెలెస్కీ కూడా అంతే స్థాయిలో బదులిచ్చారు. దీంతో ఇరువురు నేతల మధ్య వాగ్వాదం మొదలయింది. ఉక్రెయిన్- రష్యా మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో జెలెస్కీ వ్యవహార శైలి సరికాదని మండిపడ్డారు.. ట్రంప్. చాలా విషయాలను ఇది క్లిష్ట తరం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది జీవితాలతో జెలెన్స్కీ చెలగాటమాడుతున్నారన్న ట్రంప్.. ఈ వ్యవహార శైలితో మూడో ప్రపంచయుద్ధం వచ్చేలా ఉందన్నారు. జెలెన్స్కీ చేస్తున్న పనులతో ఆ దేశానికి చెడ్డపేరు వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే జెలెన్ స్కీని "స్టుపిడ్ ప్రెసిడెంట్"అంటూ మండిపడ్డారు ట్రంప్. ఉక్రెయిన్ వెంటనే శాంతి ఒప్పందానికి ఒప్పుకోవాలి.. అప్పుడే ఆ దేశంపై బుల్లెట్ల వర్షం ఆగుతుందని ట్రంప్ పేర్కొన్నారు. గత అధ్యక్షుడు బైడెన్ తన అంత స్మార్ట్ కాదని.. తమ సాయానికి కృతజ్ఞులుగా ఉండాలి తప్ప.. ఇలా ప్రవర్తించడం సరికాదంటూ ట్రంప్.. జెలెన్ స్కీ కి సూచించారు. అమెరికా ఈ విధంగా మాట్లాడటం సరికాదని.. యుద్ధ సమయంలో ప్రతి ఒక్కరికీ సమస్యలు ఉంటాయని జెలెన్స్కీ అన్నారు.. ఇప్పుడు దానిని అనుభవించడం లేదు, అయితే భవిష్యత్తులో మీరు దానిని అనుభవిస్తారంటూ జెలెన్స్కీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, రష్యా అధ్యక్షుడు పుతిన్ చేసిన ప్రకటనలపై మీ నిర్ణయం ఏంటని ఉక్రెయిన్ అధ్యక్షుడు ట్రంప్‌ను ప్రశ్నించారు. జెలెన్స్కీ-ట్రంప్ వాదనలో కలగజేసుకున్న ఉపాధ్యక్షుడు జేడీవాన్స్.. గట్టిగా మాట్లాడవద్దంటూ జెలెన్స్కీకి సూచించారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే దౌత్యం అవసరమన్నారు.. 'ఎలాంటి దౌత్యం?' అంటూ జెలెన్స్కీ ఎదురు ప్రశ్నించారు. జెలెన్స్కీ తీరుపై ట్రంప్, జేడీ వాన్స్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అధ్యక్షుడి కార్యాలయంలో ఈ ప్రవర్తన సరికాదని.. మీరు అమెరికా ప్రజలను అవమానిస్తున్నారంటూ ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్, జెలెన్స్కీ వాగ్వాదంతో ఖనిజాల తవ్వకం ఒప్పందం నిలిచిపోయింది.. కీలకమైన ఖనిజ ఒప్పందంపై సంతకం చేయకుండానే.. వైట్‌హౌస్ నుండి వెనుదిరిగిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ.. ఉక్రెయిన్‌కు న్యాయంతో పాటు శాశ్వతంగా శాంతి కావాలతీ.. అందుకోసమే తాము పనిచేస్తామ చేశారు.

# ఎన్టీఆర్ కే కాదు.. ఈ ఏడాదికి ఇక ఎవరికీ భారత రత్న లేనట్లే?






తెలుగువారి అన్న గారు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్).. సినీ రంగంలోనే కాదు రాజకీయ రంగంలోనూ ఆయనది చెరిగిపోని రికార్డు.. సినిమాల్లో నటించాలని నిమ్మకూరు నుంచి మదరాసుకు వెళ్లి.. పౌరాణిక పాత్రలకు ప్రాణం పోస్తే అచ్చం ఇలానే ఉంటారు అన్నట్లుగా నటించి.. తెలుగువారి అభిమాన హీరోగా ఎదిగి ఎన్నో అద్భుతమైన చిత్రాల్లో జీవించారు ఎన్టీఆర్. ఇక రాజకీయ రంగంలోనూ పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్రకెక్కారు.. కొన్ని దశాబ్దాలుగా పాతుకుపోయిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పెకిలించారు. తనదైన సంక్షేమ పథకాలతో ప్రజలను ఆకట్టుకుని.. సంక్షేమానికి చిరునామాగా నిలిచారు. అటు సినీ, ఇటు రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తెచ్చిన విప్లవం అంతా ఇంతా కాదు. ఓ విధంగా చరిత్రను తిరగరాశారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడున్న నాయకుల్లో సగంపైగా ఎన్టీఆర్ ద్వారా తెలుగుదేశం టికెట్ అందుకున్నవారేనంటే నమ్మక తప్పదు. లేదా కాలక్రమంలో తెలుగుదేశంలో చేరినవారే. విపరీతమైన ప్రజాదరణ.. అంతకుమించిన రికార్డులు ఉన్న అంతటి ఎన్టీఆర్ కు ఒక్కటే లోటు. అదే ఆయన స్థాయిని గుర్తించే అవార్డు ఏదీ రాకపోవడం. సినీ రంగంలోనూ ఎన్టీఆర్ కు దేశంలోని పౌర పురస్కారాల్లో మొదటిది అయిన 'పద్మ శ్రీ' మాత్రమే దక్కింది. 1980ల ప్రారంభంలోనే ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావడం.. అప్పటి అధికార కాంగ్రెస్ కు ప్రత్యర్థిగా నిలవడంతో ఆయనకు మరే ఇతర అవార్డులు దక్కలేదు అనుకోవాలి. 1996 నాటికి ఎన్టీఆర్ కాలం చేశారు. మహోన్నత వ్యక్తి, యుగ పురుషుడు అయిన ఎన్టీఆర్ కు దేశ అత్యున్నత పౌర పురస్కారం "భారత రత్న" ఇవ్వాలనేది ఎప్పటినుంచో ఉన్న డిమాండ్. కానీ, దాదాపు మూడు దశాబ్దాలుగా అది డిమాండ్ గానే మిగిలిపోయింది. వేర్వేరు కారణాల రీత్యా ఎన్టీఆర్ కు భారత రత్న రాలేదనేది వాస్తవం. అయితే, ఈ ఏడాది మాత్రం ఈ విషయంలో ఆయనకు అన్ని సానుకూలతలు కనిపించాయి. కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కీలక మద్దతుదారు తెలుగు దేశం పార్టీ కావడంతో పాటు కాలం కూడా కలిసివచ్చినట్లుగా కనిపించింది. అయితే, కేంద్రం మరోసారి నిరాశపరుస్తూ ఎన్టీఆర్ కు భారత రత్న ప్రకటించలేదు. వాస్తవానికి 2024లో ఎన్నికల ముంగిట కేంద్ర ప్రభుత్వం తెలుగువారైన పీవీ నరసింహారావు, బీజేపీ అగ్ర నేత ఆడ్వాణీ సహా ఐదుగురికి భారత రత్న ఇచ్చింది మోదీ సర్కారు. 2019 తర్వాత ఒకేసారి ఐదుగురికి అవార్డు ప్రకటించింది. కానీ ఈ ఏడాది ఎన్టీఆర్ కే కాక ఎవరికీ భారత రత్న ఇవ్వనట్లేనని తెలుస్తోంది. నిరుడు 15 రోజుల్లో ఐదుగురికి అవార్డు ఇచ్చింది. అది కూడా ఫిబ్రవరిలోగానే ఇచ్చింది. ఇప్పుడు మార్చి నెల కూడా వస్తోంది. ఇంత ఆలస్యంగా ప్రకటన చేస్తారా? అనేది చూడాలి. 2019 తర్వాత నిరుడు భారత రత్న ప్రకటించినా.. అన్నీ 2024 సంవత్సర కేటగిరీలోనే చూపారు. ఇప్పుడు 2025లో ఇవ్వాలి. పైగా ఈ ఏడాదే తెలుగు హీరో, ఎన్టీఆర్ కుమారుడు బాలక్రిష్ణకు పద్మ భూషణ్ ఇచ్చారు. ఇప్పటికైతే ఎన్టీఆర్ కు భారత రత్న రానట్లే. వచ్చే ఏడాది ఏమైనా అవకాశం ఉంటుందేమో? చూడాలి.

# పంటలకు నీళ్లు ఇవ్వండి..
# మంత్రి ఉత్తమ్ కి హరీశ్ రావు ఫోన్..!



సిద్దిపేట : సిద్దిపేట నియోజకవర్గంలో ఎండిపోతున్న పంటలను కాపాడి రైతులను ఆదుకునేందుకు మిడ్ మానేరు నుండి 1 టీఎంసీల నీటిని రంగనాయక సాగర్ లోకి ఎత్తి పోయాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మాజీ మంత్రి టి.హరీష్ రావు ఫోన్ ద్వారా అభ్యర్థించారు. యాసంగి పంట పూర్తి అయ్యేంత వరకు పంట పొలాలకు సాగు నీటిని అందించాలని కోరినట్లుగా హరీష్ రావు ఎక్స్ వేదికగా వెల్లడించారు. రంగనాయక సాగర్ కింద ప్రతి యేటా గణనీయంగా పంట రాబడి పెరుగుతుందన్నారు. ఈ ఏటా 50 వేల ఎకరాల పంట ఉన్నదని ఫోన్ లో మంత్రి ఉత్తమ్ కు హరీష్ రావు వివరించారు. రంగనాయక సాగర్ లో ఇటీవల మీరు 2.4 టీఎంసీల నీళ్లు పంపింగ్ చేశారని ప్రస్తుతం రంగనాయక సాగర్ లో 1.5 టీఎంసి ల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలి అంటే ఇంకా కనీసం 1 టీఎంసీల నీళ్లు అవసరం ఉన్నాయన్నారు . కావున మిడ్ మానేరు నుండి రంగనాయక సాగర్ లోకి వెంటనే నీళ్లు పంపింగ్ చేయాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించగలరని విజ్ఞప్తి చేశారు. రైతులు సాగు నీళ్లు లేక పంటలు ఎండి పోయే పరిస్థితి ఉందని, అన్నదాతలు తీవ్ర ఆందోళన లో ఉన్నారని గుర్తు చేశారు. పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉంది
## నాదెండ్ల మనోహర్



పిఠాపురం: పిఠాపురం వేదికగా ఈ నెల 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికుడు, వీరమహిళ తీసుకోవాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో దిగ్విజయం సాధించిన అనంతరం జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉందని, సభను జయప్రదం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హెూలీ పండగ నాడు నిర్వహిస్తోన్న ఈ సభను పండగ వాతావరణంలో జరుపుకొందామని చెప్పారు. సభ జరిగిన తీరు చూసిన ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు జనసేనే అనుకునేట్టుగా మనందరం కలిసి పని చేద్దామని అన్నారు. సభ నిర్వహణ కోసం వేసిన 14 కమిటీలు... సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి కమిటీ మరో కమిటీతో సమన్వయం చేసుకుంటూ సభను జయప్రదం చేయాలని సూచించారు. ఈ నెల 8వ తేదీన కాకినాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆవిర్భావ సభ నిర్వహణ కోసం నియమించిన కమిటీలతో నాదెండ్ల మనోహర్ నేడు కాకినాడలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 2014లో జనసేన పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించినప్పుడు నుంచి ఎన్నో కష్టనష్టాలు, అటుపోటులను తట్టుకొని పార్టీని తన సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఎనాడూ కూడా రాజకీయ లబ్ధి కోసం ఆయన పని చేయలేదు. మానవత్వం, నిజాయతీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని విధంగా వంద శాతం స్ట్రైక్ రేట్ తో ఈ రోజు మనం విజయం సాధించాం. పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నాం" అని వివరించారు.

రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్

పొత్తు నిలబెట్టడానికి ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. బీజేపీ కోసం తన సీట్లను త్యాగం చేశారు. చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ ను నిరసిస్తూ పరామర్శించడానికి వస్తుంటే ఆయన విమానం టేకాఫ్ కాకుండా చేశారు. రోడ్డు మార్గంలో వస్తే బోర్డర్ లో పోలీసులు అడ్డుకున్నారు. జోరు వానలో జన సైనికులు, వీర మహిళలు ఆయనకు ఎంత అండగా నిలబడ్డారో ఆనాడు మనం చూశాం. రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్. అది ఎవరూ మరిచిపోకూడదు. చంద్రబాబు గారిని పరామర్శించిన అనంతరం పొత్తుపై ప్రకటన చేశారు. బీజేపీని ఒప్పించి కూటమి కట్టడానికి కారకుడయ్యారు. ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకున్నా మనందరం ఆయన వెనుక నడవాలి.

ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు తెలుసు

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇగోలు పక్కన పెట్టి మనందరం కలిసి పనిచేయాలి. చిన్న చిన్న అభిప్రాయభేదాలు ఉంటే మనం మాట్లాడుకుంటే సమసిపోతాయి. కూటమిలో ఉన్న మూడు పార్టీలు సమానమే. ఒకరు ఎక్కువ... ఇంకొకరు తక్కువ కాదు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ఇంతటి ఘన విజయం సాధ్యమైంది. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని అసెంబ్లీ సాక్షిగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. ఆయన తన భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. రాజకీయంగా మనందరికీ ఆకాంక్షలు ఉంటాయి. చిన్న చిన్న పదవులు ఆశిస్తాం. అధ్యక్షులు దృష్టిలో అన్ని ఉన్నాయి. ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు బాగా తెలుసు.

# ఢిల్లీలో ఆ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్

**15 ఏళ్లు పైబడిన వాహనాలకు ఏప్రిల్ 1 నుంచి బంకుల్లో నో పెట్రోల్, డీజిల్**

**ఈ మేరకు పెట్రోల్ బంకులకు రవాణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఆదేశాలు**

**ఈ వాహనాలను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల్లో ప్రత్యేక పరికరాల ఏర్పాటు**

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య భూతంతో పోరాడుతున్న విషయం తెలిసిందే. రోజురోజుకీ అక్కడ కాలుష్యం పెరుగుతోంది. దీంతో కాలుష్య నివారణకు ఢిల్లీ సర్కార్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయవద్దని ఆదేశించింది. ఈ మేరకు రవాణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఈరోజు ఢిల్లీలోని అన్ని పెట్రోల్ బంకులకు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 1 నుంచి అందరూ తప్పకుండా నిబంధనలు అమలు చేయాలని బంకుల యజమానులను ఆదేశించారు. వాయు కాలుష్యంతో ఢిల్లీ సతమతమవుతోందని, ఇకపై కఠిన నిర్ణయాలు తప్పవని మంత్రి చెప్పారు. అప్పుడే పరిస్థితుల్లో ఎంతోకొంత మార్పు రావొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వాహనాలను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల్లో ప్రత్యేక పరికరాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే 2025 చివరి నాటికి పబ్లిక్ సీఎన్‌జీ బస్సుల్లో 90 శాతం బస్సులను తొలగిస్తామని ప్రకటించారు. వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టున్నట్లు మంత్రి మంజీందర్ సింగ్ తెలిపారు.

## ఇంకా జనాల వద్ద రూ.2 వేలు కరెన్సీ నోట్లు...
# ఆర్బీఐ నివేదికలో ఆసక్తికర అంశాలు

**గతంలో రూ.2 వేల నోటు తీసుకువచ్చిన కేంద్రం**

**కొంత కాలానికి మార్కెట్ నుంచి ఉపసంహరణ**

**ప్రజల వద్ద ఇంకా రూ.6,471 కోట్ల విలువ చేసే రూ.2 వేలు నోట్లు**



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. గతంలో కొన్ని రకాల కరెన్సీ నోట్లను రద్దు చేసి, రూ.2 వేల నోటును తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం... కొన్ని నాళ్లకే రూ.2 వేల నోటును మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ, ప్రజల వద్ద ఇంకా రూ.2 వేలు కరెన్సీ నోట్లు ఉన్నాయని ఆర్బీఐ వెల్లడించింది. చలామణిలో ఉన్న రూ.2 వేలు కరెన్సీ నోట్లలో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్ద చేరినప్పటికీ... ప్రజల వద్ద ఇంకా రూ.6,471 కోట్ల విలువ చేసే రూ.2 వేలు నోట్లు ఉన్నాయని వివరించింది. కాగా, బ్యాంకులద్వారా రూ.2 వేలు నోట్లను మార్చుకునే వెసులుబాటు 2023 అక్టోబరు 7వ తేదీతో ముగిసింది. ఆ తర్వాత ఆర్బీఐ రీజినల్ ఆఫీసుల్లోనే నోట్ల మార్పిడికి అవకాశం ఇస్తున్నారు. ఇప్పటికీ ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్ల మార్పిడికి, డిపాజిట్ చేసేందుకు అవకాశం ఉందని... తమ కార్యాలయాల వద్దకు రాలేని వారు పోస్టల్ శాఖ ద్వారా కూడా నోట్లను పంపవచ్చని ఆర్బీఐ వెల్లడించింది.

# మున్సిపాలిటీలకు మంత్రి నారాయణ గుడ్ న్యూస్

ఈ ఏప్రియల్ నుంచి మున్సిపాల్టీల నిధులు ఆయా మున్సిపాల్టీల అభివృద్ధికేనన్న మంత్రి నారాయణ

అమరావతి నిర్మాణం కోసం ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని వెల్లడి

మార్చి 10 తర్వాత అమరావతి నిర్మాణ పనులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోని మున్సిపాలిటీలకు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త చెప్పారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు, సీఆర్డీఏ కు అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వానికి పాలన చేతకాకపోవడంతో కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం మళ్లించారని, దీంతో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇక మున్సిపల్ శాఖ విషయానికి వస్తే ప్రజలు మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు ప్రజలు చెల్లించే పన్నులు చట్టం ప్రకారం స్వపరిపాలనలో భాగంగా ఆ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయవచ్చని అన్నారు. డ్రెయిన్లు శుభ్రం చేసుకోవడం, తాగు నీటి అవసరాలకు వినియోగించుకోవడం, స్వచ్ఛతా తదితర ప్రజోపయోగకర కార్యక్రమాలకు కౌన్సిల్ ఆమోదంతో ఖర్చు చేసుకోవచ్చని, అయితే గత ప్రభుత్వం స్వపరిపాలనకు చరమగీతం పాడుతూ సీఎఫ్ఎంఎస్‌కు మళ్లించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయన్నారు. దీంతో కనీసం బ్లీచింగ్ కొనటానికి కూడా నిధులు లేక అల్లాడిపోయే పరిస్థితి నెలకొందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఏప్రియల్ ఒకటి నుంచి ఏ మున్సిపాల్టీలో వసూలయ్యే పన్నులు ఆ మున్సిపాల్టీయే ఖర్చు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అమరావతి టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందని, మార్చి పదో తేదీన టెండర్లు ఖరారు చేసి ఆ తర్వాత పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ప్రణాళికాబద్ధంగా అమరావతి నిర్మాణ పనులు చేస్తామన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రాజధాని స్వయం సమృద్ధి ప్రాజెక్టు అని, ఎక్కడా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి అదనంగా ఖర్చు పెట్టడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలు కట్టే పన్నుల నుంచి ఒక్క పైసా కూడా దీనికి వినియోగించడం లేదని వారిపై ఎలాంటి భారం లేదని స్పష్టం చేశారు. అందుకే ప్రపంచ బ్యాంకు, ఈడీబీ, హడ్కో లాంటి సంస్థలు రాజధాని నిర్మాణానికి రుణాలు మంజూరు చేశాయని తెలిపారు. అమరావతి సీడ్ కేపిటల్ నుంచి 16 వ నెంబర్ జాతీయ రహదారికి కలిపే రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి చెప్పారు. వీటి తర్వాత మధ్యలో నిర్మాణం నిలిచిపోయిన సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మాణం కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# రేవంత్ చేసింది చెబితే చెవుల్లోంచి రక్తం కారుతుంది



హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని, కానీ నేరాల్లో.. అప్పుల్లో ఆ రైజింగ్ కనిపిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఎద్దేవా చేశారు. శనివారం బీఆర్ఎస్ చేరికల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై, రేవంత్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీకి కొత్త ఇంచార్జి వస్తే సమావేశం పెట్టారు. ఆ మీటింగ్‌లో సీఎం రేవంత్ మూడు ఆణిముత్యాల్లాంటి మాటలు చెప్పారు. మంచి మైకులో చెప్పాలని.. చెడు చెవిలో చెప్పాలని ఆయన అన్నారు. మైక్‌లో చెప్పడానికి రేవంత్ రెడ్డి చేసిన మంచి ఏం లేదు. ఆయన చేసిన చెడు చెబితే చెవుల నుంచి రక్తం కారుతుంది. జనం కాంగ్రెస్‌ను.. రేవంత్‌ను తిట్టుకుంటున్నారు అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ కొత్త ఇంచార్జి మీనాక్షి నటరాజన్ నా బ్యాగులు మోయవద్దని అంటున్నారు. కానీ, ఆమె వాస్తవాలు తెలుసుకోవాలి. మీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డి బ్యాగులు మోసి ఇక్కడికి వచ్చారు. రేవంత్ రెడ్డికి టింగ్,టింగ్ అంటే నచ్చదు. అందుకే రేవంత్ రెడ్డి టకీ,టకీ మని పైసలు పడతాయని అన్నారు. మరి ఇప్పటి వరకు ఎవరికైనా టకీ,టకీ మని పైసలు పడ్డాయా?. పదిశాతం ఖర్చు పెడితే శ్రీశైలం జలాలు చేవెళ్లకు వచ్చేవి కానీ రేవంత్ రెడ్డికి ఇష్టం లేక చేయడం లేదు. కమీషన్లు రావనే ఉదేశ్యంతోనే పాలమూరు, రంగారెడ్డి పూర్తి చేయడం లేదు. మూసీ వలన జరిగే లాభం ఎంత. కమీషన్ల కోసమే మూసీ అనే రంగుల సినిమా చూపుతున్నారు. మూసీతో 50-70 వేల కోట్లు కమీషన్లు తీసుకొని ఢిల్లీకి మూటలు పంపి సీఎం కుర్చీని కాపాడుకోవాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారు. నీళ్లు పాతాలానికి వెళ్లాయి నిధులు ఢిల్లీకి పోతున్నాయి. తెలంగాణ రైజింగ్ అని రేవంత్ రెడ్డి అంటున్నారు. కానీ, ఆ రైజింగ్ క్రైమ్ రేట్‌లో, అప్పుల్లో కనిపిస్తోంది. ఆత్మహత్యల్లో రైజింగ్, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యల్లో రైజింగ్. గురుకుల పాఠశాలల విద్యార్థుల మరణాల్లో రైజింగ్. కేసీఆర్ అప్పులు తెచ్చి మరీ ఆస్తులు సృష్టించారు. మరి ఈ ఏడాదిలో లక్షా 50 వేల కోట్ల రూపాయలు అప్పు చేసి రేవంత్ ఏం సాధించారు?. రేవంత్ రెడ్డి హైడ్రా పెట్టింది నా కోసమే. అధికారంలోకి వచ్చి 15 నెలల తర్వాత ఇంకా కేసీఆర్ ను తిట్టుకుంటా బ్రతుకుతావా?. అన్ని చూసుకోకుండా ఆగం,ఆగంగా కమీషన్ల కోసం %జాదీజ% పనులు ప్రారంభించారు. ఎనిమిది మంది చిక్కుకుంటే.. సహాయక చర్యల పేరుతో మంత్రులు చాపల కూరలు తింటున్నారు కేసీఆర్ మన ఇంట్లో పెద్ద మనిషి,బాపు లాంటోడు కాబట్టే ప్రజలు గుర్తు తెచ్చుకుంటున్నారు. కేసీఆర్ దళంలోకి.. గులాబీ వనంలోకి కార్తీక్ రెడ్డి ని ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయి. త్వరలోనే కార్తీక్ ఎమ్మెల్యే అయ్యి అసెంబ్లీలో అడుగుపెడతారు. కేసీఆర్ కు తెలంగాణపై ఉండే ప్రేమ కాంగ్రెస్,బీజేపీకి ఒక్క శాతం అయినా వుంటుందా?. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచి ఏం చేసింది?. ఒక్క రూపాయి ఇవ్వని బీజేపీ నేతలు ఓట్లు ఎట్లా అడుగుతారు?. దేవుని పేరు చెప్పి ఓట్లు అడుగుతారా?. మనల్ని మనం ఓడించి.. మంది ముందు దరఖాస్తు పెట్టే పరిస్థితి వచ్చింది. పంచాయతీ ఎన్నికలు అయినా పార్లమెంట్ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం వచ్చి మిమ్మల్ని మోసం చేస్తారు.. జాగ్రత్త" అని కేటీఆర్ అన్నారు.

# 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లే - మంత్రి జూపల్లి





హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో చిక్కుకుపోయిన ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు భావిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. శనివారం రెస్క్యూ ఆపరేషన్ పురోగతిపై అధికారులు, నిపుణులతో సమీక్ష నిర్వహించిన అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు."గత ఎనిమిది రోజులుగా 12 రెస్క్యూ టీమ్‌లు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఆధునిక టెక్నాలజీతో వెతికినప్పుడు, టన్నెల్‌లో చిక్కుకుపోయిన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించాం. 99% ఇదే నిజమని చెప్పొచ్చు, కానీ చివరి 1% ఖచ్చితంగా చెప్పలేం" అని మంత్రి తెలిపారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయని మంత్రి జూపల్లి తెలిపారు. చిక్కుకున్న కార్మికుల ఆచూకీ మరికొద్ది గంటల్లో లభించే అవకాశం ఉందని వెల్లడించారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించిన ఆయన, "జాగ్రత్తగా తవ్వకాలు చేపడుతున్నాం. మనుషుల ఆనవాళ్లు కనబడిన చోట పనులు కొనసాగుతున్నాయి" అని తెలిపారు."5-8 మీటర్ల లోతులో నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కన్పించాయి. మిగిలిన నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 11 విభాగాల రెస్క్యూ బృందాలు పనిచేస్తున్నాయి. కొన్ని విమర్శలు వస్తున్నా, లోపల పరిస్థితులు ఎంత క్లిష్టంగా ఉన్నాయో విమర్శకులకు తెలియదు. అక్కడ పరిస్థితులు ప్రత్యక్షంగా చూస్తే, ఎంత ప్రమాదకరంగా ఉందో అర్థమవుతుంది" అని మంత్రి అన్నారు."కాళేశ్వరం ప్రాజెక్టులో 200 కిలోమీటర్ల సొరంగం తవ్వగలిగారు. మరి గత 10 ఏళ్లలో ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ 20 కిలోమీటర్లను పూర్తిచేయలేకపోయారు? ఇంతకుముందే ఈ పనులు పూర్తి చేసి ఉంటే, ఈ ఘోరమైన ప్రమాదం జరిగి ఉండేది కాదేమో?" అని మంత్రి జూపల్లి ప్రశ్నించారు."మొత్తం నాలుగు మృతదేహాలు మట్టిలో మూడు ఫీట్ల లోతులో ఉన్నట్లు గుర్తించాం. మిగిలిన నాలుగు మృతదేహాలు భారీ యంత్రం కింద ఉన్నట్లు తేలింది. వీటిని స్వయంగా బయటకు తీసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మృతదేహాలను యంత్రాలతో కాకుండా, మనుషుల సహాయంతో వెలికితీసే ప్రయత్నం చేస్తున్నాం" అని ఆయన వివరించారు." 24 గంటల్లో నాలుగు మృతదేహాలను వెలికితీస్తాం. మిగతా నాలుగు మృతదేహాలను 450-550 టన్నుల బరువు ఉన్న మిషన్‌ను విడిభాగాలుగా కట్ చేసి బయటకు తీసేందుకు చర్యలు చేపడుతున్నాం" అని మంత్రి తెలిపారు. "ఈ ప్రమాదంలో బాధితులను కనుగొనడంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదని స్పష్టం చేస్తున్నా" అని ఆయన అన్నారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, "ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. అయితే, కొంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా అనవసర విమర్శలు చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు మాని, బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి" అని హితవు పలికారు.





## ఈ వేసవిలో ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆహారాలకు దూరంగా ఉండండి..! కొన్నింటిని మచ్చిక చేసుకోండి..



ఫిబ్రవరి అయిపోయిచ్చింది.. అప్పుడే వేసవి ప్రతాపంప్రారంభమైంది. సన్బర్న్ నెమ్మదిగా పెరుగుతోంది. ఈ ఏడాది ఎండ వేడిమి మరింత పెరిగే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. అందుకు శరీరాన్ని ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలి. వేసవి కాలంలో ఎక్కువగా నూనె, వేపుడు పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది. జంక్ ఫుడ్స్ అనారోగ్యం కలిగిస్తాయి. ముఖ్యంగా వేసవిలో ప్రాసెస్ చేసిన, వేయించిన ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. నూనె పదార్థాలు తీసుకోవడం వల్ల పొట్ట భారంగా మారి జీర్ణక్రియ మందగిస్తుంది. వేసవి కాలంలో టీ, కాఫీలు తాగడం రోజంతా మానేయాలి. వేడి పానీయాల వినియోగాన్ని తగ్గించండి. లేదంటే అనారోగ్య సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. శరీరం అంతర్గత ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ చెదిరిపోతుంది. చికెన్-మటన్ వంటి ఆహారాలు శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. కాబట్టి వేసవిలో మాంసానికి దూరంగా ఉండటం మంచిది. అలాగే స్పైసీ ఫుడ్ ఎక్కువగా తినకూడదు. ఇది అధిక చెమట, నిర్జలీకరణానికి దారితీస్తుంది. కడుపు చల్లగా ఉండేందుకు ఐస్‌క్రీం, శీతల పానీయాలు వంటివి కూడా తీసుకోవద్దు. ఐస్ క్రీం జీర్ణక్రియ సమయంలో శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. జలుబు, జ్వరం వంటివి ఎటాక్ చేస్తాయి. కాబట్టి ఇలాంటి కృత్రిమ పానీయాలకు దూరంగా ఉండండి.

### వేసవిలో కచ్చితంగా తినాల్సినవి ఇవే..

వేసవిలో ఆహారం తింటూ సులువుగా బరువు తగ్గొచ్చు. వేసవిలో కచ్చితంగా తినాల్సిన ఆహారాలలో సీజనల్ పండ్లయినా పుచ్చకాయలు, మామిడి, బెర్రీలు కచ్చితంగా తినాలి. వాటిలో నీటి శాతం కూడా ఎక్కువ. పైనాపిల్, పీచెస్ వంటివి మన శరీరాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచేందుకు ఉపయోగపడతాయి. అవి తినడం వల్ల అందే క్యాలరీలు తక్కువే. కొవ్వు శాతం సున్నా. వేసవిలో కొబ్బరినీళ్ళకు మించిన ఔషధం లేదు. వీటిలో ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. రోజుకో కొబ్బరి బోండం తాగిన చాలు, రోజంతా శరీరంలో వేడి పెరగకుండా అడ్డుకోవచ్చు. పండ్లు లేదా కూరగాయలతో చేసిన సలాడ్‌ను రోజూ తినాలి. ఇది తేలికపాటి ఆహారం. శక్తిని మాత్రం అందిస్తుంది.

## చేపలను తినలేరా.. అయితే ఈ 13 ఫుడ్స్‌పై ఒక లుక్కేయండి..!



మన శరీరానికి అవసరమయ్యే పోషకాల్లో ప్రోటీన్ కూడాఒకటి. కణాల పెరుగుదలకు వాటి నిర్మాణానికి, ఎముకలను ధృడంగా ఉంచడంలో, హార్మోన్లను ఉత్పత్తిలో, ఎంజైమ్ ల తయారీలో ఇలా అనేకరకాలుగా ప్రోటీన్ మనకు సహాయపడుతుంది. మన శరీరానికి ప్రోటీన్ ఎంతో అవసరం. మన శరీరానికి ఒక కిలో బరువుకు ఒక గ్రాము ప్రోటీన్ అవసరమవుతుంది. అయితే ప్రోటీన్ కలిగిన ఆహారం అనగానే అందరికి చేపలే గుర్తుకు వస్తాయి. చేపలల్లో ప్రోటీన్ ఉన్నప్పటికి అందరూ వీటిని ఆహారంగా తీసుకోలేరు. చేపల కంటే ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలు కూడా అనేకంగా ఉంటాయి. చేపలు వంటి మాంసాహారంతో పాటు వృక్ష సంబంధిత ఆహారాల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మనం మన శరీరంలో ప్రోటీన్ లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు. చేపల కంటే ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో సోయాబీన్స్ కూడా ఒకటి. 100గ్రాముల సోయాబీన్స్ లో 36 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. చికెన్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల చికెన్ లో 31 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఫిట్ గా ఉండాలనుకునే వారు చికెన్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. పల్లీలల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల పల్లీలల్లో 25 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పల్లీలను నానబెట్టి లేదా ఉడికించి తీసుకోవడం వల్ల ప్రోటీన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. కోడిగుడ్డులో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాములకు గాను 13గ్రాముల ప్రోటీన్ ను గుడ్లు అందిస్తాయి. వీటిని ఉడికించి తీసుకోవడం మంచిది. బాదంపప్పులను తీసుకోవడం వల్ల కూడా మనం తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. 100 గ్రాముల బాదంపప్పులో 21గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని నీటిలో నానబెట్టి పైన పొట్టును తీసేసి తినడం వల్ల ప్రోటీన్ తో పాటు ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. పాల నుండి తయారు చేసే చీజ్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల ప్రోటీన్ లో 11గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. చీజ్ ను సలాడ్ వంటి వాటితో కలిపి తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యాన్ని పొందవచ్చు. శనగలల్లో కూడా ప్రోటీన్ ఉంటుంది. 100గ్రాముల శనగలల్లో 19 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని ఉడికించి సలాడ్, సూప్ లేదా కూరగా చేసి తీసుకోవడం వల్ల తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. ప్రోటీన్ కలిగి ఉండే ఆహారాల్లో గుమ్మడిగింజలు కూడా ఒకటి. 100గ్రాముల గుమ్మడి గింజలల్లో 19గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. సలాడ్స్, పెరుగు, ఓట్ మీల్ వంటి వాటిపై ఈ గింజలను చల్లి తీసుకోవచ్చు. పెరుగులో కూడా ప్రోటీన్ ఉంటుంది . 100 గ్రాముల పెరుగులో 11 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పెరుగును తీసుకోవడం వల్ల ప్రోటీన్ తో పాటు క్యాల్షియం వంటి ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. పప్పులల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాములకు గానూ 9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. రోజూ మన భోజనంలో పప్పుదినుసులు ఉండేలా చూసుకోవడం వల్ల ప్రోటీన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. ఇక పాలల్లో కూడా ప్రోటీన్ ఉంటుంది. 100 గ్రాముల పాలల్లో 8గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఓట్స్ కూడా ప్రోటీన్ ను కలిగి ఉంటాయి. 100గ్రాముల ఓట్స్ లో 26గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఈ విధంగా ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మనం ప్రోటీన్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఇతర పోషకాలను కూడా పొందవచ్చు.

## ఇదొక్కటి వాడితే చాలు.. చీటికిమాటికీ హాస్పిటల్‌కు వెళ్లే పనుండదు



ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. చీటికి మాటికి వైద్యుల దగ్గరకు పరుగెడుతూనే ఉంటారు కొందరు. నిజానికి మన వంటిల్లే ఒక దివ్య ఔషధాలయం అని చెప్పవచ్చు. వంటింట్లో ప్రతినిత్యం మనం నిత్యం వాడే పదార్థాల్లోనే చాలా ఔషధాలు ఉన్నాయని మనకు తెలియదు. వాటిలో ముఖ్యమైనది నల్ల జీలకర్ర. ఈ ఒక్కటి మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే ప్రతిసారీ వైద్యుల వద్దకు పరుగెత్తే అవసరం ఉండదంటున్నారు ఆహార నిపుణులు. ఈ నల్ల జీలకర్రను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి. నల్ల జీలకర్రలో విటమిన్ ఏ, సీ, బీ, ఫాస్పరస్ వంటివి పుష్కలంగా ఉన్నాయి. నల్లజీలకర్రను ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా వాడుతుంటారు. ఉదయాన్నే నల్లజీలకర్రను తీసుకోవడం వల్ల అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. నల్లజీలకర్ర వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. నల్లజీలకర్ర వాడటం వల్ల రక్త క్యాన్సర్ కణాల అభివృద్ధిని ఆపుతుంది. . శరీరంలో బ్యాక్టీరియాను చంపుతుంది. న్యుమోనియా, చెవి సమస్యలు రావు. నల్ల జీలకర్రను ఆయుర్వేదంలో ఎక్కువగా వినియోగిస్తారు.

## బాబోయ్.. ప్లాస్టిక్ భూతం పగబడుతోంది..! కడుపులో పిండాన్నీ వదలక వెంటాడుతోంది.. శాస్త్రవేత్తల ఆందోళన



సామాన్యుడు తన దైనందిన జీవితంలో ప్లాస్టిక్‌పై పూర్తిగా ఆధారపడి జీవిస్తున్నాడు. ఉదయం నిద్రలేచి నీళ్లు తాగింది మొదలు.. రాత్రి నిద్రపోయే వరకు ప్రతి పనిలో ప్లాస్టిక్ వాడకం తప్పనిసరి అయిపోయింది. వాటర్ బాటిల్స్, టీ కప్పులు, టీ బ్యాగులు, వాషింగ్ పౌడర్, కాస్మెటిక్ ఉత్పత్తులు మొదలైన వాటిలో కూడా ప్లాస్టిక్ కనిపిస్తుంది. మానవ శరీరానికి ప్రమాదకరమైన మైక్రోప్లాస్టిక్ వీటిలో ఉంటుంది. దీనిపై పరిశోధన చేసేందుకు ఓ టూల్ వచ్చింది. న్యూ మెక్సికో హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీలోని శాస్త్రవేత్తలు ఈ మైక్రోప్లాస్టిక్‌లు మానవుని మావిలో ఎన్ని ఉన్నాయో పరీక్షించడానికి ఈ కొత్త సాధనాన్ని ఉపయోగించారు. టాక్సిలాజికల్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైన వివరాల ప్రకారం.. సైంటిస్టులు 62 మంది గర్భిణుల శాంపిళ్లను పరిశీలిస్తే ప్రతి గ్రాము కణజాలంలో 6.5 నుంచి 790 మైక్రోగ్రాముల మైక్రో ప్లాస్టిక్ కనిపించింది. వాతావరణంలో మైక్రోప్లాస్టిక్ పరిమాణం పెరుగుతుండడం, ఆరోగ్యంపై ప్రభావం చూపడం ఆందోళన కలిగిస్తోంది. గర్భిణుల్లో మైక్రోప్లాసిక్ రేణువులు పెరుగుతున్నాయంటూ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పరికరం ద్వారా గర్భిణుల మావిలో మైక్రోప్లాస్టిక్ అవశేషాలు గుర్తించినట్టు న్యూ మెక్సికో హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీ సైంటిస్టులు వెల్లడించారు. ఇలాంటి ప్రమాదకర మైక్రోప్లాస్టిక్ ప్లాసెంటాపై ప్రభావం చూపితే, అది భూమిపై ఉన్న అన్ని క్షీరదాలపై ప్రభావం చూపుతుందని పరిశోధనకు నేతృత్వం వహించిన మాథ్యూ కాంపెన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వాతావరణంలో కనిపించే మైక్రోప్లాస్టిక్‌లు దాదాపు 40 నుంచి 50 ఏళ్ల నాటివి కావచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, మన శరీరంలోని మైక్రోప్లాస్టిక్‌ల సాంద్రతలు పెరగడం వల్ల ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి, పెద్దప్రేగు క్యాన్సర్, స్పెర్మ్ కౌంట్ తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉండవచ్చని మాథ్యూ కాంపెన్ చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యం సమస్య మరింత తీవ్రమవుతోందని పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. మనం దానిని ఆపకపోతే పర్యావరణంలో మరింత ప్లాస్టిక్ ప్రమాదం మరింతపెరిగిపోతుందని హెచ్చరించారు.

## ఎండు ద్రాక్షతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



ఫీచర్స్ : డ్రై ఫ్రూట్స్, నట్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే ఈ రెండింటినీ రోజువారీ డైట్ లో చేర్చుకోవడం మంచిది. ఎండుద్రాక్షలు కూడా గుణాల నిధి, ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. ఖీర్, వెర్మిసెల్లి, హల్వా మొదలైన అనేక ఇంటి వంటలలో రుచిని పెంచేందుకు ఎండుద్రాక్షలను ఉపయోగిస్తారు. నీళ్లలో నానబెట్టిన ఎండుద్రాక్షను ప్రతిరోజూ ఉదయం తింటే, అది ఆరోగ్యానికే కాకుండా మీ చర్మానికి, జుట్టుకు కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

### రైసిన్ న్యూట్రిషన్..

ఎండుద్రాక్ష పోషక విలువల పరంగా ఎంతో గొప్పది. ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బి-6, మాంగనీస్, ఐరన్, పొటాషియం, కాపర్ వంటి పోషకాలు ఇందులో లభిస్తాయి. అదే సమయంలో నీటిలో నానబెట్టి తినడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

### రోగ నిరోధక శక్తి బలపడుతుంది..

ఎండుద్రాక్షలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ నానబెట్టిన తర్వాత వాటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. తద్వారా సీజనల్ వ్యాధులు, ఫ్లూ మొదలైన వాటి నుండి రక్షిస్తుంది.

### రక్తహీనతను నివారిస్తుంది..

ఎండుద్రాక్షలో ఎక్కువ మొత్తంలో ఐరన్ లభిస్తుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి అవుతుంది. శరీరంలో రక్తహీనత లోపం ఉండదు. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే ఎండు ద్రాక్షను తీసుకోవాలి.

### హృదయం ఆరోగ్యానికి..

పొటాషియం ఎండుద్రాక్షలో లభిస్తుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. తద్వారా మీ గుండెను ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణక్రియ మెరుగుపడటం..

ప్రతిరోజూ ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ ఉంటుంది. దీనితో మీరు అజీర్ణం, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి బయటపడొచ్చు.

### బరువు తగ్గడంలో సహాయం..

ప్రతిరోజూ ఉదయం కొద్దిగా నానబెట్టిన ఎండుద్రాక్ష లేదా దాని నీటిని తాగడం వల్ల బరువు తగ్గుతారు. డైటింగ్ లో ఉన్నవారు ఉదయాన్నే నానబెట్టిన ఎండు ద్రాక్షను తినవచ్చు. మోతాదుకు మించి ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారని వైద్యనిపుణులు చెబుతున్నారు.

### చర్మం ఆరోగ్యం కోసం..

ఎండుద్రాక్షలో ఉండే మూలకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది మీ చర్మం పై మచ్చలను తొలగిస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షను తినడం వల్ల కొల్లాజెన్‌ను పెంచుతుంది. ఇది చర్మాన్ని మెరిసేలా, యవ్వనంగా ఉంచుతుంది.

### ఎముకలు దృఢంగా మారతాయి..

క్యాల్షియం ఎండుద్రాక్షలో కూడా ఉంటుంది. కాబట్టి దీని వినియోగం మీ ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం బలమైన విత్తడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

### కాలేయానికి ప్రయోజనకరమైనది..

ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం లేదా దాని నీటిని తాగడం మీ కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే దాని వినియోగం కాలేయాన్ని నిర్విషీకరణ చేస్తుంది.

### శక్తి ..

నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల మీ శక్తిని కూడా కాపాడుకోవచ్చు. రోజంతా ఫిట్‌గా ఉండేందుకు మీ ఆహారంలో ఎండుద్రాక్షను చేర్చుకోవడం మంచి ఎంపిక.

ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ..

ఎండుద్రాక్షలో ఉండే మూలకాలు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఇది మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ముఖ్యం..

ఏదైనా పరిమిత పరిమాణంలో తీసుకోవడం అవసరం, అదే నియమం ఎండుద్రాక్షకు కూడా వర్తిస్తుంది. సహజ చక్కెర ఎండుద్రాక్షలో కనిపిస్తుంది. కాబట్టి రక్తంలో చక్కెర అధికంగా ఉన్నవారు ఖాళీ కడుపుతో తినకూడదు. అదే సమయంలో, ప్రతిరోజూ 5 నుండి 10 ఎండుద్రాక్షలు సరిపోతాయి. దీని కంటే ఎక్కువ ఎండు ద్రాక్ష తినడం మానుకోవాలి.

## వేడి నీటిని అతిగా తాగుతున్నారా.. జాగ్రత్త! నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..?



సాధారణంగా ప్రతి రోజూ ఉదయం గోరువెచ్చని నీరు తాగటం చాలా మందికి అలవాటు ఉంటుంది. అలాగే కొందరు వామ్‌వాటర్‌లో నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతుంటారు. ఇలాంటి అలవాట్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయిన భావిస్తారు. వేడి నీరు తాగటం వల్ల బరువు తగ్గుతారని, ఫ్లూ ఇన్ఫెక్షన్స్ నుంచి బయటపడవచ్చునని భావిస్తారు.. అంతేకాకుండా వేడి నీటి అలవాటుతో మలబద్దకం సమస్య కూడా దూరమవుతుంది. అయితే, వేడినీరు ఎక్కువగా తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ మందగిస్తుంట. ప్రతిరోజు అన్నీ సమయాల్లో వేడి నీరు తాగితే శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా వేడి నీరు తాగడం వల్ల మెదడు కణాల వాపుకు కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఇది మానసిక సమస్యలకు దారి తీస్తుందని చెప్తున్నారు. సాధారణంగా నీటిని రోజుకు 4 లేదా 5 లీటర్లు తగాల్సివుంటుంది. ఇలా తాగడం వల్ల శరీరంలోని అవయవాల పని తీరు సక్రమంగా జరుగుతుంది. కానీ సాధారణ నీటికి బదులుగా వేడినీటిని తరచూ తాగితే శరీరానికి అవసరమైన మోతాదులో నీరు త్రాగలేము. తద్వారా అదనపు సమస్యలు ఉత్పన్నమవుతాయి. ముఖ్యంగా వేడి నీరు ఎక్కువగా తాగటం వల్ల శరీరం బద్దకంగా మారిపోతుంది. అంతే కాకుండా మైగ్రేన్, తలనొప్పి, ఒళ్ళునొప్పులు వంటి సమస్యలు కూడా ఏర్పడతాయట. ఇంకా వేడి నీటిని అధికంగా తాగితే అన్నవాహికలోని సున్నితమైన కండరాలు దెబ్బతినే ప్రమాదం ఉందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. వేడినీరు తరచూ తాగడం వల్ల పెదాలు, గొంతు పొడిబారుతుంది. అంతే కాకుండా దంతాలకు తరచూ వేడినీరు తాకితే ఏనామిల్ పొర దెబ్బతిని పంటినొప్పి వంటి సమస్యలు ఉత్పన్నమౌతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి అధికంగా వేడి నీరు తాగకుండా కేవలం అనారోగ్యం బారిన పడినప్పుడు గోరు వెచ్చని నీరు త్రాగడం.. మిగిలిన సమయాల్లో కాచి చల్లార్చిన నీరు త్రాగడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

## దానిమ్మ తొక్కలతో టీ, అద్భుత ప్రయోజనాలు

దానిమ్మ గింజలతో మంచి ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శరీరం అంతటా రక్త ప్రసరణను మెరుగు పరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలాగే రక్తహీనతతో బాధపడేవారికి దానిమ్మ గింజల జ్యూస్ బాగా ఉపయోగడపతాయి. అలాగే దానిమ్మ తొక్కలతో చేసిన టీ రెగ్యులర్‌గా తీసుకుంటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మరి దానిమ్మ టీ ఎలా చేసుకోవాలో ఒకసారి చూద్దాం. దానిమ్మ తొక్కల్లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలుతో దానిమ్మ తొక్కలతో తయారు చేసిన టీని తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బాడీలోని మలినాల్ని బైటికి పంపించేందుకు, జలుబు దగ్గు, చర్మ సమస్యలు, జుట్టు రాలడానికి చికిత్స చేయడంలో సహాయపడతాయంటున్నారు నిపుణులు ఇంకా మధుమేహం, రక్తపోటు , కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో కూడా హెల్ప్ చేస్తుంది. దానిమ్మ తొక్కల టీ తయారీ: దానిమ్మ కాయనుంచి వలిచిన తొక్కల్ని శుభ్రంగా కడిగి తొక్కలను ఎండబెట్టాలి. ఇతర సందర్భాల్లో, మైక్రోవేవ్ ఉపయోగించి వేడి చేయవచ్చు. ఆ తరువాత, పీల్స్ బాగా చూర్ణం చేయాలి. దీన్ని తడి లేని సీసాలో నిల్వ ఉంచుకోవచ్చు. ఒక కప్పు నీటినిలో టీస్పూన్ దానిమ్మ తొక్కలను వేసి బాగా మరిగించాలి. దీన్ని చక్కగా వడకట్టి, రుచికి తగినట్టుగా తేనె కలుపుకొని తాగాలి. ఈ టీని రెగ్యులర్ గా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. బాడీ డీటాక్సిఫై: విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. శరీరంలోని నెగెటివ్ టాక్సిన్‌లను బయటకు పంపడంలో సహాయపడుతుంది. చర్మాన్ని బాగా హైడ్రేట్ గా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. వైరల్ జ్వరం, దగ్గు, గొంతు నొప్పి , సాధారణ జలుబు నివారణలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన దంతాలు: దానిమ్మ తొక్కలతో తయారు చేసిన టీ తాగడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది: దానిమ్మ తొక్కల్లో టానిన్లుతో పేగుల్లో మంట తగ్గుతుంది. పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తాన్ని కూడా శు భ్రపరుస్తుంది.

### కాబోయే తల్లులకూ మేలు

చివరగా, గర్భిణీ స్త్రీలకు దానిమ్మ తొక్క చాలా మంచిదట.



ముఖ్యంగా గర్భధారణ ప్రారంభంలో దాని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణం పాలీఫెనోలిక్ సమ్మేళనాలు ఫోలిక్ యాసిడ్ , విటమిన్ సీ ఎదుగుతున్న పిండానికి సరైన పోషకాహారాన్ని అందిస్తుంది. గర్భిణీ స్త్రీలు జీర్ణక్రియ సమస్యలను నివారిస్తుంది. ఇంకా పిగ్మెంటేషన్, జుట్టు రాలడం సమస్య ఉన్నవారు కూడా దానిమ్మతొక్కల టీని సేవించవచ్చని నిపుణులు చెబుతున్నారు.